నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 8-4-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:194 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

భారత పాకిస్థానులు
తీరుగ నొప్పందమునకు దివ్యాత్ముండౌ
వారిజ నేత్రుని కృపతో
నేరుగ వచ్చిన దినముగ నేటిని దలతున్ !!

(8-4-1950 భారత్ పాక్
లమధ్య శాంతి ఒప్పందం)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

ఫేకుల విస్తరణతో
ఫెవికాల్ బంధం
రాష్ట్రంలో ప్రతి పార్టీ
రాసుకునే గంధం
సామాజిక మాధ్యమాల్లో
శక్తివంతమదీ నేడు
తమ మీదకు వస్తే కాని
తెలువబోదా దాని కీడు

-వేల్పుల నారాయణ
9440433475

సింగపూర్ ప్రతినిధి బృందంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

-తెలంగాణతో ఆర్థిక సంబంధాల బలోపేతంపై ఆసక్తి: కాన్సుల్ జనరల్ ఎడ్గర్ పాంగ్

హైదరాబాద్, ఏప్రిల్ 7: గ్రీన్ పవర్, రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, విద్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సింగపూర్ కాన్సుల్ జనరల్ ప్రతినిధి బృందంతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ మాట్లాడుతూ తెలంగాణతో ఆర్థిక సంబంధాలు బలోపేతం చేసుకునేందుకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని, డిప్యూటీ సీఎం సహకారం, సందేశం కావాలంటూ పాంగ్ కోరారు.

గ్రీన్ ఎనర్జీ, రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవనం, విద్య తమ ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలని ఈ రంగాల్లో సింగపూర్ సంస్థలతో కలిసి పని చేసే అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త గ్రీన్ పవర్ పాలసీలో భాగంగా సోలార్, హైడ్రో, పంపుడ్ స్టోరేజీ విభాగాలపై దృష్టి పెట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్టు సింగపూర్ ప్రతినిధి బృందానికి వివరించారు. ప్రతి పాఠశాలను 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నాము ఇది రాష్ట్ర ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టు అని వివరించారు.

తెలంగాణ రాష్ట్రం ఒక నగర రాజ్యం, అత్యధికంగా పట్టణాలున్నాయని పట్టణ అభివృద్ధి పైన రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టినట్టు తెలిపారు. సమావేశంలో సింగపూర్ పొలిటికల్ కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్, సింగపూర్ హై కమిషన్ ప్రథమ ఆర్థిక సెక్రటరీ, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో సమ్మె సైరన్ ..ఎండీ కి నోటీస్ ఇచ్చిన కార్మిక సంఘాలు

హైదరాబాద్, ఏప్రిల్ 7: తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగనుంది. మే 6 అర్ధరాత్రి నుంచి సమ్మె చేయాలని ఆర్టీసీ జేఏసీ నిర్ణయించింది. ఈ మేరకు సంస్థ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు.

మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి విధులు బహిష్కరిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇవాళ్టి వరకు ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు పడలేదని నోటీసుల్లో పేర్కొన్నారు.

కృష్ణా ట్రిబ్యునల్ లో వాదనలు బలంగా వినిపించండి - మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, ఏప్రిల్ 7: తెలంగాణకు నీటి విషయంలో జరుగుతోన్న అన్యాయంపై కృష్ణా ట్రిబ్యునల్ లో వాదనలు వినిపించాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌కు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు.

హైదరాబాద్‌లోని జలసౌధలో న్యాయ నిపుణులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో నేడు సమావేశమై.. ఆ యా అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా, ఏపీతో వివాదాలపై సుప్రీంకోర్టులో వినిపించాల్సిన వాదనలపై ఈ సమావేశం వేదికగా చర్చ జరిగింది.

ఈ సమావేశానికి నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తదితరులు హాజరయ్యారు.

మరోవైపు ఈ అంశంపై ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది.

ఈ విచారణలో ప్రస్తావించాల్సిన అంశాలను ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వైద్య నాథన్ వివరించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. రెండుగా విడిపోయి దశాబ్దం దాటింది. విభజన సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. వాటి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. నీటి వివాదాలు మాత్రం ఈ ఇరు రాష్ట్రాల మధ్య తరచూ చోటు చేసుకొంటున్నాయి. కృష్ణా, గోదావరి జలాలు.. వాడుకోవాల్సిన వాటి కంటే.. అధికంగా ఏపీ వాడేసుకొంటుందంటూ తెలంగాణ ఆరోపిస్తుంది.

ఈ అంశంపై పలుమార్లు ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు వివిధ సందర్భాల్లో సమావేశాలు నిర్వహించి.. చర్చలు జరిపినా ఫలితం మాత్రం శూన్యం. ఈ నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రాల మధ్య నీటి వాటా కోసం.. కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఈ ఏడాది మూడో వారంలో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. దీంతో కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట వినిపించాల్సిన వాదనలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ చర్చలో పలు కీలక విషయాలను చర్చించనట్లు తెలుస్తోంది.

నీటిబిందువు.. జల సింధువు కార్యక్రమానికి సింగరేణి శ్రీకారం

హైదరాబాద్, ఏప్రిల్ 7: పర్యావరణహిత మైనింగ్ ను పాటిస్తూ, కోట్లాది మొక్కలను నాటి దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న సింగరేణి సంస్థ, తాజాగా సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల అభివృద్ధికి "సింగరేణి నీటిబిందువు .. జల సింధువు" అనే నినాదంతో ఒక విశిష్ట పరాయవరణహిత, ప్రజోపయోగ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది.

సకల జీవరాసులకు, పంటలకు ప్రాణప్రదమైన నీటి విలువను గుర్తిస్తూ, మైనింగ్ ప్రాంతంలోనూ, ప్రాంతానికి వెలుపల రెండు కిలోమీటర్ల పరిధిలోను 50 మినీ చెరువులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత చెరువులలో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించింది.

ఈ మేరకు సోమవారం నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో సీఎండీ బలరామ్ ఏరియాఅ జీఎం లతో, అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో జలవనరుల వృద్ధికి కొన్ని మార్గదర్శకాలను ఖరారు చేశారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ, సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలను పెంచడం కోసం, సమీప గ్రామాల ప్రజలకు ఎండాకాలంలో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడం కోసం, ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసే చర్యల్లో భాగంగా నీటి బిందువు-జలసింధువు అని నినాదంతో జల వనరుల పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి చేపట్టనున్న చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, తాగునీరు ,సాగునీటి అవసరాలకు కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో భూగర్భ జలాల పెంపుదలకు తీసుకోవలసిన చర్యలపై చర్చించి ప్రాథమికంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు? సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటికే బొగ్గు తవ్వగా ఏర్పడిన ఖాళీ సంపుల్లో నీటి శాతాన్ని పెంచాలని, తద్వారా సమీప ప్రాంతాల్లో వాటర్ టేబుల్ (నీటిఫలకం) ను వృద్ధి చేయాలని నిర్ణయించారు.

ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంపుల మధ్య ఏర్పడే లోతట్టు ఖాళీ ప్రదేశాలను ఇకపై చిన్నపాటి నీటి తటాకాలుగా తీర్చిదిద్దాలని, వీటిని వర్షపు నీటితో, లేదా ఓపెన్ కాస్ట్ నుండి బయటకు పంపించే నీటితో నింపాలని భావిస్తున్నారు.

పైవిధంగా ఏర్పాటు చేసిన జల వనరు కేంద్రాల లోనికి నీరు చేరడానికి, చేరిన నీరు బయటకు పంపించి సద్వినియోగం చేయడానికి కొన్ని సివిల్ నిర్మాణపు పనులు కూడా శాఖావరంగా చేపట్టాలని నిర్ణయించారు.? అలాగే సింగరేణి గని ప్రాంతాలకు వెలుపల 2 కిలోమీటర్ల పరిధిలో ఉన్న తరాల నాటి చెరువులు, కుంటలను కూడా అభివృద్ధి చేయాలని, వాటిలో ఎక్కువ నీరు నిలువ ఉంచేందుకు పూడిక తీయడం వంటి పనులు కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకు స్థానిక గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థల అంగీకారాన్ని పొంది, ఈ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చూడాలని కూడా నిర్ణయించారు..

పై చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూమి లోపల నీటి ఫలకం పెరిగి జలవనరులు వృద్ధి చెందుతాయని, ఈ నీటిని తాగునీరు, సాగునీటికి కూడా వినియోగించేలా జాగ్రత్తలు తీసుకోవాలని యోచిస్తున్నారు. ఈ తటాకాలు కేవలం జల వనరుల పెంపుదలకు మాత్రమే కాక ఆ ప్రాంత జీవావరణ పరిరక్షణ కూడా ఉపయోగపడతాయని, వీటిలో చేపలు, కప్పలు వంటి జలచరాలను కూడా వృద్ధి చేయవచ్చు అని భావిస్తున్నారు. సింగరేణి ఏర్పాటు చేయనున్న ఈ జల వనరుల కేంద్రాల లోని నీటిని శాస్త్రీయంగా ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ నాణ్యత పెంపుదలకు చర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ వారి సూచన మేరకు సింగరేణి సంస్థ ఈ భారీ పర్యావరణహిత పథకాన్ని అమలు చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంది.

ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), హైదరాబాద్ కార్యాలయం నుండి ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, ఫారెస్ట్ అడ్వైసర్ మోహన్ పరిగెన్ పాల్గొన్నారు.-

అనవాయితీగా.. శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న 110 మంది దంపతులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: రాయపోల్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయ ఆవరణలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం రాత్రి పురోహితులు, భక్తుల జయ జయ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాత్రి 8 గంటలకు స్వామివారి ఎదుర్కోలు అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పెళ్లి వందిరిలో సీతారాముల కళ్యాణం ఎంతో వైభవంగా నిర్వహించారు.

ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా ఇక్కడ 110 మంది దంపతులతో కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా గత 20 సంవత్సరాల నుంచి కొనసాగుతూ వస్తుంది. రాయపోల్ మండల కేంద్ర ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలు, హైదరాబాద్‌లో నివాసం ఉండే గ్రామవాసులు ఆదివారం సాయంత్రానికి గ్రామానికి చేరుకొని కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించారు.

గడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు కళ్యాణం నిర్వహించగా.. మరో 110 మంది దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం కొత్తగా స్వామివారికి విమాన రథోత్సవాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు, యువకులు, కళ్యాణ మహోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు వెంకటేశ్వర శర్మ. జంగం మాణిక్య ప్రభు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు వర్షాలు

హైదరాబాద్ ఏప్రిల్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా ఉరుములు, మెరుపులతో కూడా వర్షాలు కురుస్తాయని సమాచారం. ఉపరితల ద్రోణి తూర్పు బీహార్ నుంచి ఈశాన్య జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ మీదుగా ఉత్తర తెలంగాణ వరకూ కొనసాగనుంది. దీని ప్రభావంతో హైదరాబాద్ నగరంలో సోమవారం మధ్యాహ్నం నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పలు ప్రాంతాల్లో చిరు జల్లులు కూడా కురిసాయి. మహబూబ్‌నగర్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, సిద్ధిపేట, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

లంగాణ రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా ఉరుములు, మెరుపులతో కూడా వర్షాలు కురుస్తాయని సమాచారం. ఉపరితల ద్రోణి తూర్పు బీహార్ నుంచి ఈశాన్య జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ మీదుగా ఉత్తర తెలంగాణ వరకూ కొనసాగనుంది. దీని ప్రభావంతో హైదరాబాద్ నగరంలో సోమవారం మధ్యాహ్నం నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పలు ప్రాంతాల్లో చిరు జల్లులు కూడా కురిసాయి. మహబూబ్‌నగర్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, సిద్ధిపేట, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

ఈ నెల 8 నుంచి నాంపల్లిలో పుస్తక ప్రదర్శన.. ఒక్కో బుక్‌పై 60 శాతం డిస్కౌంట్!

హైదరాబాద్, ఏప్రిల్ 7: సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణల విభాగం ప్రచురించిన గ్రంథాలను ప్రత్యేక రాయితీతో విక్రయించడానికి పుస్తక ప్రదర్శనను నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నాంపల్లి ప్రాంగణంలో గల పుస్తక విక్రయ కేంద్రంలో ఈ పుస్తక ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇది తెరిచి ఉంటుందని వెల్లడించారు.

ఈ పుస్తక ప్రదర్శలో ప్రతి పుస్తకంపై 60 శాతం వరకు రాయితీ ఇవ్వనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు. ప్రాచీన గ్రంథాలు, సాహిత్యం, నిఘంటువులు, సంగీత, నృత్య గ్రంథాలు, భారత, భాగవతాలు, ప్రబంధాలు, పురాణాలు, పంచకావ్యాలు, ఇతిహాసాలు, చరిత్ర గ్రంథాలు, పోటీ పరీక్షల పుస్తకాలు తగ్గింపు ధరలలో విక్రయానికి సిద్ధంగా ఉంటాయని, సాహితీవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, భాషా ప్రియులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

కలిసి నడిచి కాపాడుకుందాం: విద్యార్థులు, పర్యావరణవేత్తలకు కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 7: కంచ గచ్చిబౌలి, హెచ్సీయూ రక్షణకు చేతులు కలపాలని పర్యావరణవేత్తలు, విద్యార్థులు, సామాన్య ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.

ఈ మేరకు వారికి బహిరంగ లేఖ రాశారు. హెచ్సీయూ భూముల వివాదాన్ని కేటీఆర్ సీరియస్గా తీసుకున్నారు.

ఈమేరకు రేవంత్ సర్కార్ తీరును లేఖలో ఎండగట్టారు . 400 ఎకరాల పర్యావరణం ప్రమాదంలో పడిందని, 734 జాతుల మొక్కలు, 220 పక్షులు, 15 సరీసృపాలు, 10 క్షీరదాల ఆవాసం నాశనం కాకుండా ఆపుదాం అని లేఖ ద్వారా కేటీఆర్ పిలుపునిచ్చారు.

విద్యార్థులపైనే అపవాదులు..

ప్రభుత్వం ఆర్థిక లాభం కోసం పర్యావరణంపై దాడి చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం పర్యావరణం నాశనం చేసే ప్రణాళికలు కొనసాగిస్తోంది.

విద్యార్థుల నిరసనకు సలాం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు శాంతియుతంగా అడవి రక్షణకు పోరాడుతున్నారు. విద్యార్థులపై అవవాదులు, యూనివర్సిటీని తరలించే బెదిరింపులు ప్రభుత్వ రియల్ ఎస్టేట్ మనస్తత్వానికి నిదర్శనం అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

ఎకో పార్క్ పేరుతో సరికొత్త మోసం..

అడవిని కాపాడే బదులు భూమి ఆక్రమణకు ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. నిరసనలు కొనసాగితే హెచ్సీయూని ఫోర్ట్ సిటీకి తరలిస్తామని హెచ్చరిక తప్పు. పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులకు మద్దతుగా నిలవాలి. కంచ గచ్చిబౌలి, యూనివర్సిటీని కాపాడుతామని బీఆర్ఎస్ పార్టీ నుంచి హామీ హామీ ఇస్తున్నాము. సుప్రీం కోర్టు ఆదేశాలను పాటించి, భూమి విక్రయాన్ని రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు

వెజ్ బిర్యానీకి బదులుగా చికెన్ బిర్యానీ అందుకున్న మహిళ.. రెస్టారెంట్ సిబ్బంది అరెస్ట్

లక్నో, ఏప్రిల్ 7: ఒక మహిళ ఫుడ్ డెలివరీ యాప్ ద్వారా వెజ్ బిర్యానీ ఆర్డర్ చేసింది. అయితే దానికి బదులు చికెన్ బిర్యానీ ఆమెకు అందింది. కొంత తిన్న తర్వాత నాన్ వెజ్ బిర్యానీగా ఆమె గ్రహించింది. దీంతో ప్యూర్ వెజిటేరియన్ అయిన ఆ మహిళ కన్నీరుమున్నీరుగా విలపించింది. ఆమె ఫిర్యాదుతో రెస్టారెంట్ సిబ్బందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఈ సంఘటన జరిగింది. ఛాయా శర్మ అనే మహిళ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ ద్వారా లక్నో కబాబ్ పరాఠా రెస్టారెంట్ నుంచి వెజ్ బిర్యానీ ఆర్డర్ చేసింది. అయితే వెజ్ బిర్యానీ బదులుగా చికెన్ బిర్యానీ ఆమెకు డెలివరీ అయ్యింది.

కాగా, ఈ విషయం తెలియని ఛాయా శర్మ ఆ బిర్యానీ తిన్నది. కొంచెం తిన్న తర్వాత ఆ బిర్యానీ నాన్ వెజ్ అని ఆమె గ్రహించింది. దీంతో వెంటనే ఆ ఫుడ్ సెంటర్‌కు ఫోన్ చేసింది. అయితే అది అప్పటికే మూసేయడంతో ఎవరూ స్పందించలేదు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఒక వీడియోను పోస్ట్ చేసింది. స్వచ్ఛమైన శాఖాహారి అయిన తాను నాన్ వెజ్ బిర్యానీ కొంచెం తిన్నట్లు కన్నీరుమున్నీరైంది. ఆ రెస్టారెంట్ సిబ్బంది ఉద్దేశపూర్వకంగానే బిర్యానీని మార్చారని ఆరోపించింది. ఫిర్యాదు అందుకున్న నోయిడా పోలీసులు దీనిపై స్పందించారు. బిర్యానీని ప్యాక్ చేసిన రెస్టారెంట్ సిబ్బందిని అరెస్టు చేశారు.

హెచ్ సి యు విద్యార్థులపై కేసులు ఉపసంహరణ -ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 7: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ వ్యవహారంపై సోమవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , మంత్రుల కమిటీ మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యాయ సంఘం, ప్రజా సంఘాల ప్రతినిధుల బృందంతో నేడు చర్చలు జరిపారు.. ప్రజాసంఘాల నుంచి వచ్చిన డిమాండ్ మేరకు డిప్యూటీ సీఎం ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. క్యాంపస్ లో ఉన్న పోలీసు బలగాలను ఉపసంహరించాలని, నిషేధాజ్ఞలు తొలగించాలని, అరెస్టైన విద్యార్థులను విడుదల చేయాలని డిమాండ్లు మంత్రుల కమిటీ ముందు ఉంచగా.. విద్యార్థుల కేసులపై సానుభూతితో సమీక్షిస్తామని మంత్రుల కమిటీ హామీ ఇచ్చింది.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వివాదాస్పద భూమిలో బందోబస్తు కొనసాగుతుందని వెల్లడించారు. అలాగే 400 ఎకరాల్లో నష్టం అంచనాకు, జీవ వైవిధ్య సర్వేకు అనుమతి కోరగా కోర్టు తీర్పు పెండింగ్ లో ఉన్నప్పుడు ఎలాంటి సర్వేకు అనుమతి ఇవ్వలేమని తెలియజేశారు. కాగా ఈ భూముల వివాదంలో అరెస్టయి, ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్న ఇద్దరు విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా మిగతా విద్యార్థులపై ఉన్న కేసులను కూడా ఉపసంహరించుకుంటామని పేర్కొన్నారు. . కేసుల ఉపసంహరణ క్రమంలో ఎటువంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయవలసిందిగా న్యాయశాఖ అధికారులను ఆదేశించారు.

అంతరించే జంతు జాతులను కాపాడే నెలవులు 'జూ'లు !

(08 ఏప్రిల్ "జాతీయ జూ ప్రేమికుల దినోత్సవం" సందర్భంగా)

సాధారణ జంతువులతో పాటు అరుదైన, అంతరించే స్థితిలో ఉన్న జంతువులను సహితం పరిచయం చేసే కేంద్రాలను జంతు ప్రదర్శనశాల 'జూ' లేదా 'జులాజికల్ గార్డెన్' అని పిలుస్తున్నాం. మనం చూడడానికి వీలు కాని అటవీ జంతువులను మన కళ్ల ముందుకు చేర్చే గురుతర బాధ్యతలను 'జూ'లు తీసుకుంటున్నాయి. అంతరించే జంతుజాతులను సంతానోత్పత్తి ద్వారా కాపాడడం, ప్రజలకు జంతువుల జీవ వ్యవస్థలను పరిచయం చేయడం, జీవ వైవిధ్య ప్రాధాన్యాన్ని వివరించడం, జంతువుల పరిరక్షణ ప్రాధాన్యాన్ని అవగాహన పర్చడం, జంతు విజ్ఞానాన్ని పొందడం, వినోదాలను పంచే కేంద్రాలుగా 'జూ'లు సేవలు అందించడం, పిల్లలు పెద్దలకు వివిధ రకాల జంతువులు వీనుల విందులు వడ్డించడం జరుగుతున్నది. ప్రతి ఏట మిలియన్ల ప్రజలు/ పిల్లలు జంతుప్రదర్శనశాలలను సందర్శించడం కొనసాగుతున్నది.

ప్రపంచవ్యాప్తంగా జంతుప్రదర్శనశాలలు:

ప్రపంచవ్యాప్తంగా 10,000 లకు పైగా జంతుప్రదర్శనశాలలు ఉండగా, అత్యధికంగా అమెరికాలో 350, జర్మనీలో 316, యూకెలో 118, ఆస్ట్రేలియాలో 104, జపాన్‌లో 96, బ్రెజిల్‌లో 80, భారత్‌లో 66 గుర్తింపు పొందిన 'జూ'లు ఉన్నాయి. భారత కేంద్ర జూ అథారిటీ గుర్తించిన 347 'జూ'లు ఉండగా, అందులో 164 మాత్రమే అధికారికంగా పేరును పొందాయి. భారత్‌ని కర్నాటకలో 14, పశ్చిమ బెణగాల్‌లో 13, మహారాష్ట్రలో 12, తమిళనాడులో 10, గుజరాత్‌లో 10 'జూ'లు ఉన్నాయి. తెలంగాణలో 07 (బసంత్‌నగర్, శామిర్‌పేట, వరంగల్, కరీంనగర్, కిన్నెరసాని, హైదరాబాదు, పిల్లలమర్రి) 'జూ'లు ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో 05 (చిత్తూర్, కండలేరు, వైజాగ్, అనంతపూర్, తిరుపతి) మాత్రమే ఉన్నాయి.

'జూ'ల గత చరిత్ర :

1752లో వియన్నాలో జంతుప్రదర్శనశాలల చరిత్ర ప్రారంభమైనది. ప్రజల సందర్శనకా అనుమతించిన తొలి 'జూ'గా 1793లో ప్యారిస్‌లో, శాస్త్రీయ పరిశోధనలకు ఉద్దేశించిన 'జూ'గా 1828లో లండన్‌లో జంతుప్రదర్శనశాల ప్రారంభమైంది. తొలి అమెరికా 'జూ'ను 1974లో ఫిలడెల్ఫియాలో ప్రారంభించారు. 1962లో ఏర్పడిన ప్రపంచ జూ మరియు అక్వేరియం అసోసియేషన్ చొరవతో 'జూ'ల సంస్కృతి మొదలయ్యింది. వివిధ రకాల 'జూ'లలో సఫారీ పార్కులు, ఆనిమల్ థీమ్ పార్కులు, ఎవియరీస్, బట్టర్‌ఫ్లై జూలు, రెప్టైల్ జూలు, వైల్డ్‌లైఫ్ సాంచరీస్, సహజ నిల్వలు లేదా రిజర్వ్‌లు ఉన్నాయి. అరిగ్నర్ అన్నా జూను తొలి భారత జంతుప్రదర్శనశాల, చెన్నైని 1855లో గుర్తించారు. తెలుగు రాష్ట్రాల్లో నెహ్రూ జూ పార్క్–హైదరాబాదు, ఇందిర గాంధీ జూ పార్క్ విశాఖపట్నం, కాకతీయ జూ పార్క్ వరంగల్, శ్రీ వెంకటేశ్వర జూ పార్క్ తిరుపతి లాంటివని కొన్ని ప్రధాన 'జూ'లోగా పేరొందాయి.

జాతీయ జూ ప్రేమికుల దినం-2025:

వివిధ అరుదైన జంతువులను ప్రజల సందర్శనార్థం మన ముందుకు చేర్చిన జంతుప్రదర్శనశాలలను ప్రస్తుతిస్చూ 2002 నుంచి ప్రతి ఏట 08 ఏప్రిల్‌న "జాతీయ జంతుప్రదర్శనశాల ప్రేమికుల దినం" లేదా "నేషనల్ జూ లవర్స్ డే"ను పాటించుట ఆనవాయితీగా మారింది. జంతు ప్రేమికులు బాధ్యతగా చిన్న/ పెద్ద జంతు సంరక్షణలు బాగస్వామ్యం అవుతున్నారు. కొన్ని శతాబ్దాలుగా జంతుప్రదర్శనశాలలు మానవాళి మనుగడకు ప్రాశ్శార్థకం చేసాయి. అంతరించే దశలో అరుదైన జాతులుగా ఉన్న అమాయక అందమైన జంతువులు మనిషితో ముఖాముఖి నిలవడం అద్భుత అనుభవంగా నిలుస్తున్నది.

మనందరం మన సమీపాన ఉన్న 'జూ'లను స్నేహితులు, బంధువులతో కలిసి సందర్శించి మధుర జ్ఞాపకాలను మన హృదయంలో పదిల పరుచుకుందాం. 'జూ'లకు విరాళాలు అందించడం, పిల్లలను జూలకు తీసుకు వెళ్లడం, ఎన్నడూ చూడని, నేటి వరకు తెలియని జంతువులను చూసి మానసిక ఉల్లాస అపూర్వ అనుభవం పొందుదాం.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ప్రాజెక్ట్ సీబర్డ్ కింద నిర్మించిన రూ.2,000 కోట్ల ఆధునిక ఆపరేషనల్, రిపేర్, లాజిస్టిక్ సౌకర్యాలను కూడా ప్రారంభించిన రక్షణ మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:భారత నౌకాదళం ఆఫ్‌షోర్ గస్తీ నౌక ఐఎన్ఎస్ సుసయనను హిందూ మహాసముద్ర నౌక (ఐఓఎస్) సాగర్ (ప్రాంతంలోని అందరి భద్రత, అభివృద్ధి కోసం)ను రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఏప్రిల్ 5, 2025న కర్ణాటకలోని కరువార్‌లో ప్రారంభించారు. ప్రాజెక్ట్ సీబర్డ్ కింద రూ.2,000 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ఆధునిక నిర్వహణ, మరమ్మత్తు, రవాణా (ఆపరేషనల్, రిపేర్, లాజిస్టిక్) సౌకర్యాలను కూడా రక్షణ మంత్రి ప్రారంభించారు. సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, రక్షణ కార్యదర్శి శ్రీ రాజేశ్ కుమార్ సింగ్, ఇతర ఉన్నతాధికారులు రక్షణ మంత్రి వెంట ఉన్నారు.

తొమ్మిది మిత్ర దేశాల (కొమొరోస్, కెన్యా, మడగాస్కర్, మాల్దీవులు, మారిషస్, మొజాంబిక్, సీషెల్స్, శ్రీలంక, టాంజానియా) నుండి 44 మంది నావికాదళ సిబ్బందితో ఈ నౌకను ప్రారంభించడం ప్రాంతీయ సముద్ర భద్రత, అంతర్జాతీయ సహకారం పట్ల భారతదేశ నిబద్ధతను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

హిందూ మహాసముద్ర ప్రాంత (ఐఓఆర్) భాగస్వామ్య దేశాల ప్రతినిధులను ఉద్దేశించి శ్రీ రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ, ఐఓఎస్ సాగర్ ను ప్రారంభించడం సముద్ర రంగంలో శాంతి, సౌభాగ్యం, సామూహిక భద్రత పట్ల భారతదేశ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఐఓఆర్ లో పెరుగుతున్న భారత్ ఉనికిని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. "ఇది మన భద్రత, జాతీయ ప్రయోజనాలకు సంబంధించినది మాత్రమే కాదు, ఈ ప్రాంతంలోని మా స్నేహపూర్వక దేశాల మధ్య హక్కులు, బాధ్యతల సమానత్వాన్ని కూడా ఇది సూచిస్తుంది. ఐఓఆర్ లో ఏ దేశమైనా తన ఆర్థిక బలం, సైనిక బలం చూసుకుని మరో దేశాన్ని అణచి వేయాలని చూస్తే భారత నౌకాదళం తగిన చర్యలు తీసుకుంటుంది. దేశాల సార్వభౌమత్వానికి భంగం వాటిల్లకుండా వారి ప్రయోజనాలను రక్షించేందుకు మేం కట్టుబడి ఉన్నాం" అని స్పష్టం చేశారు.

ఈ ప్రాంతంలో నౌకల దారి మళ్లింపు, సముద్రపు దొంగల కార్యకలాపాల వంటి సంఘటనల సమయంలో భారత నౌకాదళం మొదటి ప్రతిస్పందనగా అవతరించిందని రక్షణ మంత్రి ప్రశంసించారు. భారత నౌకలకే కాకుండా విదేశీ నౌకల భద్రతకు కూడా నావికాదళం భరోసా ఇస్తోందని అన్నారు. హిందూమహాసముద్ర ప్రాంతంలో స్వేచ్ఛాయుత నౌకాయానం, నిబంధనల ఆధారిత వ్యవస్థ, చౌర్య నిరోధం, శాంతి, సుస్థిరతలను కాపాడడం నౌకాదళం ప్రధాన లక్ష్యాలలో ఒకటిగా ఆయన పేర్కొన్నారు. "ఇతర భాగస్వాములతో కలిసి, భారత నౌకాదళం ఈ ప్రాంతంలో శాంతి, సౌభాగ్యాలను సాధించేందుకు కృషి చేస్తోంది. ఆధునిక నౌకలు, ఆయుధాలు, పరికరాలతో పాటు, అత్యుత్తమంగా శిక్షణ పొందిన, ప్రేరణ కలిగిన నావికులతో హిందూమహాసముద్ర ప్రాంతాన్ని సౌభ్రాతృత్వం, పరస్పర ప్రయోజనాల ప్రతీకగా అభివృద్ధి చేయడం కోసం మిత్రదేశాలతో కలిసి ముందుకు సాగాలన్న దృఢ సంకల్పంతో ఉంది" అని అన్నారు.

ఈ నౌక ప్రారంభోత్సవం సాగర్ కార్యక్రమం 10వ వార్షికోత్సవం, జాతీయ సముద్ర దినోత్సవం సందర్భంగా జరగడం విశేషం. శ్రీ రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇటీవల ప్రకటించిన ప్రాంతాల వారీగా భద్రత, వృద్ధి కోసం పరస్పర, సమగ్ర పురోగతి – మహాసాగర్' (మ్యూచువల్ అండ్ హోలిస్టిక్ అడ్వాన్స్మెంట్ ఫర్ సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఎక్రాస్ రీజియన్స్) ను శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ 'మహాసాగర్' భావన సాగర్ దృక్కోణాన్ని మరింత అభివృద్ధి చెందిన, సహకారపూరిత మార్గంలో విస్తరించి, బలపరచునందని ఆయన పేర్కొన్నారు. "భారత దేశం సాగర్ నుంచి మహాసాగర్ దిశగా ప్రయాణం ప్రారంభించిన ఈ సమయం కంటే ఐఓఎస్ సాగర్ నౌక యాత్రను ప్రారంభించేందుకు మంచి సమయం మరొకటి ఉండదు" అని ఆయన అన్నారు.

1919 లో భారతదేశపు మొదటి వాణిజ్య నౌక ఎస్ఎస్ లాయల్టీ ముంబయి నుంచి లండన్ కు బయలుదేరిన ఏప్రిల్ 05 చారిత్రక ప్రాముఖ్యతను రక్షణ మంత్రి ప్రస్తావించారు. ఐఓఎస్ సాగర్ మిషన్ ను ప్రారంభించడానికి ఇది సరైన సందర్భంగా అభివర్ణించారు. "మన సముద్ర వారసత్వాన్ని స్మరించుకునే రోజునే భారతదేశం ప్రాంతీయ సహకారాన్ని ముందుండి నడిపిస్తుండటాన్ని చూసి గర్వంగా ఉంది" అని ఆయన తెలిపారు.

ఐఓఎస్ సాగర్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ యాత్ర సమిష్టి భద్రత, అభివృద్ధి, సముద్రోన్నతి లక్ష్యాలను సాధించడంలో తప్పకుండా విజయవంతమవుతుందని శ్రీ రాజ్ నాథ్ సింగ్ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ఐఓఎస్ సాగర్ అనేది నైరుతి హిందూమహాసముద్ర ప్రాంతంలోని నౌకాదళాలు, సముద్ర సంబంధిత సంస్థలను భారత నౌకాదళ వేదికపై తీసుకురావాలనే ఉద్దేశంతో చేపట్టిన మార్గదర్శక ప్రయత్నం. ఈ మిషన్ ద్వారా మిత్రదేశాల సముద్ర యాత్రికులకు సమగ్ర శిక్షణను అందించడానికి, సముద్ర భద్రత లో ఇదివరకెన్నడూ లేని స్థాయిలో సహకారాన్ని సాధించడానికి దోహదపడుతుంది.

ఐఎన్ఎస్ సునయన తన యాత్రలో దార్–ఎస్–సలాం, సకాలా, పోర్ట్ లూయి, పోర్ట్ విక్టోరియాలను సందర్శించనుంది. నౌకపై ఉన్న అంతర్జాతీయ సిబ్బంది కొచ్చిలోని వివిధ వృత్తి శిక్షణ కేంద్రాలలో పొందిన విజ్ఞానాన్ని అన్వయిస్తూ శిక్షణ విన్యాసాలు నిర్వహిస్తారు. ఈ శిక్షణ కార్యక్రమాలలో అగ్నిప్రమాదాల నివారణ, నష్ట నియంత్రణ, విజిట్, బోర్డ్, సెర్చ్ అండ్ సీజ్ (విబిఎస్ఎస్), బ్రిడ్జ్ ఆపరేషన్లు, సీమన్‌షిప్, ఇంజిన్ రూమ్ నిర్వహణ, స్విచ్‌బోర్డ్ ఆపరేషన్లు, బోట్ హ్యాండ్లింగ్ వంటి అంశాలు ఉన్నాయి. ఈ శిక్షణలు భారత నౌకాదళం, దాని అంతర్జాతీయ భాగస్వామ్య దేశాల మధ్య పరస్పర సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

ఐఓఎస్ సాగర్ హిందూమహాసముద్ర ప్రాంత (ఐఓఆర్) భవిష్యత్తు ఆవిష్కరణలో కీలక పాత్ర పోషించనుంది. ఈ మిషన్ ద్వారా, సముద్రపరంగా తన పొరుగుదేశాలతో సంబంధాలను పటిష్టం చేసుకోవడానికి, ఈ ప్రాంతాన్ని మరింత సురక్షితమైన, సమ్మిళితమైన, భద్రమైన, సముద్రపరమైన వాతావరణంగా తీర్చిదిద్దేందుకు భారతదేశం తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తోంది.

ఈ సౌకర్యాలలో నౌకలు, జలాంతర్గాములు, హార్బర్ క్రాఫ్ట్‌లు నిలపడానికి రూపొందించిన మెరైన్ మౌలిక సదుపాయాలు, ఆర్మమెంట్ వీఫ్, పునరుద్ధరణల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు పియర్స్, మెరైన్ యుటిలిటీ కాంప్లెక్సులు, సైనికులు, రక్షణ రంగ పౌరుల కోసం 480 నివాస యూనిట్లతో కూడిన నివాస సదుపాయాలు ఉన్నాయి. అలాగే, ఈ ప్రాజెక్టులో 25 కిలోమీటర్ల రోడ్ నెట్‌వర్క్, 12 కిలోమీటర్ల వర్షపు నీటి నిక్షేప నాళాలు, నీటి నిల్వ చెరువులు, వేగవంతమైన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు, భద్రతా గస్తీ టవర్లు వంటి సదుపాయాలు కూడా ఉన్నాయి.

ఈ సౌకర్యాలు పశ్చిమ తీరంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నౌకాదళ ఆస్తుల సుస్థిరతకు గణనీయంగా దోహదపడతాయి. భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే సైనిక బలగాన్ని సిద్ధం చేయడంలో భారత నౌకాదళం కృషికి ఇవి పెద్ద ఊతమివ్వనున్నాయి. ఈ మౌలిక సదుపాయాల నిర్మాణం ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు అనుగుణంగా చేపట్టారు. ఇందులో 90 శాతానికి పైగా సామగ్రి, పరికరాలను దేశీయంగానే సేకరించారు. కరువార్ నౌకా స్థావరం ప్రగతిశీలంగా పని చేస్తున్నందున ఇది ఉత్తర కన్నడ ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధికి దోహదం చేయడమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థకు విశేషమైన మద్దతును అందించనుంది.

గ్యాస్ కూ 'బండ' పడింది- ఏకంగా రూ.50 పెరిగింది

ముంబై , ఏప్రిల్ 7: ఒక వైపు పెట్రో ఉత్పత్తులపై రెండు రూపాయిలు ఎక్సైజ్ డ్యూటీ వాత పెట్టిన కేందం వంట గ్యాస్ ను వదలలేదు. గ్యాస్ సిలిండర్ ధరను రూ 50 పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది.. అలాగే నిరుపేదలకు ఇచ్చే ఉజ్వల గ్యాస్ సిలిండర్ పైనా కూడా రూ.50 వడ్డించింది.. ఈ ధరలు రేపటి నుంచి అమలులోకి వస్తాయని పేర్కొంది. ఇక పెట్రోల్, డిజిల్ పై పెంచిన ఎక్సైజ్ డ్యూటీని పెట్రో కంపెనీలే భరిస్తాయని, వినియోగదారులపై ఎటువంటి భారం పడదని కేంద్ర క్లారిటీ ఇచ్చింది.

నేత్రదానంపై అవగాహన..యుగంధర్ శెట్టికి మంత్రి అభినందన

కర్నూలు , ఏప్రిల్ 7: నగరానికి చెందిన గోనూరు యుగంధర్ శెట్టి నేత్రదానంపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించారు. అలాగే 12 మందికి చూపు తెప్పించేలా కృషి చేశారు. ఈ సందర్భంగా సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో యుగంధర్ శెట్టిని రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అభినందించారు. ఈ సందర్భంగా యుగంధర్ శెట్టి మాట్లాడుతూ.. మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించామన్నారు.

బర్డ్‌ఫ్లూ వ్యాప్తిని నివారించడానికి చేయికలిపిన ప్రభుత్వం, పౌల్ట్రీ పరిశ్రమ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:దేశంలో ఇటీవల వచ్చిన బర్డ్ ఫ్లూ(ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా)పై చర్చించడానికి మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ పరిధిలోని పశు సంవర్ధక, పాడిపరిశ్రమ విభాగం (డీఏహెచ్‌డీ) 2025 ఏప్రిల్ 4న దిల్లీలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది. ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజాకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడానికి, వ్యాధిని నియంత్రించేందుకు, దాని వ్యాప్తిని నిరోధించటానికి వ్యూహాలను తయారుచేసేందుకు జరిగిన ఈ భేటీకి డీఏహెచ్‌డీ కార్యదర్శి శ్రీమతి అల్కా ఉపాధ్యాయ అధ్యక్షత వహించారు. ఇందులో శాస్త్రీయ నిపుణులు, పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు, విధాన నిర్ణేతలు పాల్గొన్నారు.

వివిధ భాగస్వాములతో సంప్రదింపులు జరిపి బర్డ్‌ఫ్లూను నివారించడానికి, నియంత్రించడానికి మూడు చెల వ్యూహాన్ని అనుసరించాలని డీఏహెచ్‌డీ నిర్ణయించింది. ఇందులో కఠినమైన బయోసెక్యూరిటీ చర్యలు ఉన్నాయి. దీనికోసం కోళ్ల ఫారాలు పరిశుభ్రత పద్ధతులను మెరుగుపరుచుకోవాలి. దీనితో పాటు వ్యాధి సంక్రమించే ప్రమాదాన్ని కనిష్ఠ స్థాయికి తగ్గించేందుకు బయోసెక్యూరిటీ నిబంధనలు అనుసరించాలి. వ్యాధిని ట్రాక్ చేయటం, నియంత్రణను పెంచేందుకు పౌల్ట్రీ ఫారాలు నిఘాను బలోపేతం చేయాలి. వాటిని తప్పనిసరిగా నమోదు చేయాలి(అన్ని పౌల్ట్రీ ఫారాలు ఒక నెలలోపు రాష్ట్ర పశుసంవర్ధక శాఖల వద్ద నమోదు చేసుకోవాలి. ఈ ఆదేశాలను 100శాతం పాటించేలా చూడాలని పౌల్ట్రీ పరిశ్రమ భాగస్వాములను ప్రభుత్వం కోరింది.)

ఈ సమావేశంలో శ్రీమతి అల్కా ఉపాధ్యాయ మాట్లాడుతూ.. "ఆహార భద్రత, గ్రామీణ జీవనోపాధికి మన పౌల్ట్రీ రంగాన్ని కాపాడుకోవటం చాలా ముఖ్యం. బర్డ్ ఫ్లూపై పోరాటంలో కఠినమైన బయోసెక్యూరిటీ, శాస్త్రీయ నిఘా, బాధ్యతాయుతమైన పరిశ్రమ పద్ధతులు అనుసరించటం చాలా అవసరం" అని అన్నారు. ముందస్తు హెచ్చరిక, పర్యావరణ సంబంధిత నిఘా కోసం ఒక ముందస్తు నమూనా వ్యవస్థను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఇది వ్యాధిని ముందస్తుగా గుర్తించటం, త్వరగా స్పందించటానికి వీలు కల్పిస్తుంది. తద్వారా వ్యాప్తి ప్రమాదాన్ని తగ్గించి పౌల్ట్రీ పరిశ్రమను కాపాడుతుంది. భోపాల్‌లోని ఐసీఏఆర్–ఎన్ఐహెచ్ఎన్ఏడీ అభివృద్ధి చేసిన హెచ్9ఎన్2(లో పాథోజెనిక్ ఏవియన్ ఇన్ ఫ్లూయెంజా–ఎల్‌పీఏఐ) టీకా వినియోగానికి డీఏహెచ్‌డీ అనుమతించింది. ఇది ఇప్పుడు కొనుగోలు చేసేందుకు అందుబాటులో ఉంది. ఒక జాతీయ అధ్యయనం ఆ టీకా ప్రభావాన్ని అంచనా వేయనుంది. భారత్‌లో హెచ్‌పీఏఐ(హై పాథోజెనిక్ ఏవియన్ ఇన్ ఫ్లూయెంజా) విషయంలో టీకాను ఉపయోగించటాన్ని అనుమతించే అవకాశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ రంగంలో ఆర్థికంగా మరింత నష్టాన్ని నివారించేందుకు టీకాలు వేయటాన్ని ఒక వ్యూహంగా పరిగణించాలని పరిశ్రమ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న హెచ్‌పీఏఐ టీకాలు పూర్తి రోగనిరోధక శక్తిని అందించవని, వైరస్ వ్యాప్తిని మాత్రమే తగ్గిస్తాయని శాస్త్రీయ నిపుణులు పేర్కొన్నారు. ఈ సంక్లిష్టతల దృష్ట్యా విధాన నిర్ణయం తీసుకునే ముందు మరింత శాస్త్రీయ మూల్యాంకనం అవసరమని అభిప్రాయపడ్డారు. న్యాయం కోసం వాదించే న్యాయవాదిపైనే ఒక ప్రొసీజర్ పాటించకుండా అక్రమ అరెస్టులకు పాల్పడితే ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తించిన పోలీసు అధికారులపై తగు చర్యలు తీసుకోవలసిందిగా పోలీసు ఉన్నతాధికారులకు, ఉన్నత న్యాయాధికారులకు లేఖలు సమర్పించినట్లు న్యాయవాది లతీఫ్ తెలియజేశారు. ష్యూరిటీలకు న్యాయవాదులకు సంబంధం లేదన్న సుప్రీంకోర్టు తీర్పులను కూడా పరిగణలోకి తీసుకోకుండా పోలీసులు వ్యవహరించిన తీరు సర్వోన్నత న్యాయస్థానాన్ని కూడా గౌరవించని స్థాయికి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీసుల వైఖరిని నిరసిస్తూ.. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులందరూ విధులకు గైర్హాజరై నిరసన వ్యక్తం చేశారు. లతీఫ్ అరెస్ట్ అనైతికమని, ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించవలసిన పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించరని, అందుకే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక్కరోజు విధులకు గైర్హాజరై నిరసన వ్యక్తం చేయడం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు, కార్యదర్శి గద్దల దిలీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇది నాపై కాదు.. న్యాయవ్యవస్థపై దాడి : షేక్ లతీఫ్

ఖమ్మం , ఏప్రిల్ 7: నేలకొండపల్లి వృద్ధ దంపతుల హత్య కేసులో నిందితులకు బెయిల్ కోసం పెట్టిన ష్యూరిటీలు నకిలీవంటూ కార్యదర్శి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఆరోపితులను అరెస్టు చేశారు. కాగా న్యాయవాది షేక్ లతీఫ్ ను అరెస్టు చేసే క్రమంలో పోలీసులు వ్యవహరించిన తీరు న్యాయవ్యవస్థను కించపరిచేలా ఉందని సీనియర్ న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. ఈ సంఘటనపై ఈ రోజు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బాధితుడు, న్యాయవాది లతీఫ్‌తో పాటు పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడారు.

నేలకొండపల్లిలో జరిగిన వృద్ధ దంపతుల హత్య కేసులో నిందితులకు కోర్టు బెయిల్ మంజూరు చేసిందని, రిలీజ్ ఆర్డర్ కోసం పెట్టుకొన్న ష్యూరిటీలు ఫోర్జరీ చేసినవంటూ వచ్చిన ఫిర్యాదులో మొత్తం ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఈ కేసులో న్యాయవాది లతీఫ్‌ను ఆరవ నిందితుడిగా చేర్చారు. కాగా పోలీసులు తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, నేరుగా 8మంది పోలీసు సిబ్బందితో ఇంటిపై దాడి చేశారన్నారు. బెయిలబుల్ సెక్షన్‌లు ఉన్నప్పటికీ, ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా, అక్రమంగా ఇంట్లో చొరబడి, ఇంట్లో వాళ్లను భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. తన కూతురు న్యాయవాది అని తెలిసి కూడా, ఆమె పై ఓ కానిస్టేబుల్ దౌర్జన్యం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెతో పెనుగులాడి మొబైల్ ఫోన్ బలవంతంగా లాక్కునేందుకు ప్రయత్నించాడన్నారు. తనకు ఒక ఫోన్ కాల్ చేసి స్టేషన్‌కు రమ్మంటే వెళ్లి సమాధానం చెప్పేవాడినని, ఉద్దేశ్యపూర్వకంగానే తనపై పోలీసులు అనైతిక దాడికి పాల్పడ్డారని న్యాయవాది లతీఫ్ ఆరోపించారు. పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లిన తరువాత కూడా తనతో అమానుషంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒక న్యాయవాదిని అని కూడా చూడకుండా అభ్యంతరకరంగా ప్రవర్తించడమే కాకుండా, పరామర్శించడానికి వచ్చిన సీనియర్ న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తించారన్నారు. స్టేషన్ బెయిల్ ఇవ్వదగిన సెక్షన్‌లు అయినప్పటికీ, ఉద్దేశ్యపూర్వకంగా, కక్ష సాధింపు ధోరణిలో రిమాండ్‌కు తరలించాలని పన్నాగం పన్నారన్నారు. పోలీసుల వ్యవహార శైలిపై న్యాయమూర్తి సున్నితంగా మందలించి, వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారని తెలిపారు. ఇది తన ఒక్కడిపై దాడి కాదని, ఇది పూర్తి న్యాయవ్యవస్థపై దాడిగా న్యాయవాది లతీఫ్

టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్ ను అభినందించిన కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు ఏప్రిల్ 7: గత నెల మార్చి 20నుండి 23 వరకు అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ టెన్నిస్ క్రీడల్లో పాల్గొని రెండు బంగారు పతకాలు సాధించిన ఇండియన్ డెఫ్ టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ టెన్నిస్ మహిళల సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించిన టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్ ను సోమవారం కలెక్టరేట్ లోని సుసయన ఆడిటోరియంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు అభినందించి సన్మానం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ షేక్ జఫ్రీన్ మార్చి 20నుండి 23 వరకు అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ క్రీడల్లో పాల్గొని మహిళల సింగిల్స్ విభాగంలో బంగారు పతకం సాధించారని, అదే విధంగా సంద్యాలకు చెందిన సాయి చందన్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం సాధించడం అభినందించాల్సిన విషయమన్నారు. తద్వారా 2025 నవంబర్ నెలలో జపాన్‌లో జరగనున్న బధిరుల ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి ఆమె అర్హత సాధించారని, భవిష్యత్తులో మరింత ప్రతిభ చూపి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డి ఆర్ ఓ సి. వెంకట నారాయణమ్మ, డిసిఓ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మంజీరా రచయితల సంఘం
సాహిత్య సభ
ప్రఖ్యాత కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు
డా॥ నందిని సిధారెడ్డి కథా సంపుటి
'బందారం కథలు'
ఆవిష్కరణ సభ
ఆహ్వానం : ఎస్. భగవాన్ రెడ్డి గారు (రచయిత)
సభాధ్యక్షత : కె. రంగాచారి గారు (మురసం అధ్యక్షులు)
ముఖ్య అతిథి, పుస్తకావిష్కర్త : కె. శ్రీనివాస్ గారు (ప్రముఖ పత్రికా సంపాదకులు)
ఆత్మీయ అతిథి : దేశపతి శ్రీనివాస్ గారు (MLC, ప్రముఖ గాయకులు)
పుస్తక సమీక్ష : డా॥ వి. శంకర్ గారు (కవి, రచయిత)
ఆత్మీయ సందేశాలు : 1. డా॥ తైదల అంజయ్య గారు (కవి, రచయత)
2. డా॥ పాన్నాల బాలయ్య గారు (కవి, రచయిత)
సమన్వయం : డా॥ సిద్దెంకి యాదగిరి (మురసం ప్రధాన కార్యదర్శి)
వందన సమర్పణ : అలాజ్ పూర్ శ్రీనివాస్ (మురసం ఉపాధ్యక్షుడు)
తేది : 08-04-2025, మంగళవారం సా॥ గం॥ 4.30 ని॥లకు
స్థలం : ప్రెస్‌క్లబ్, సిద్దిపేట
అందరూ రండి..!

1996 శ్రీలంక క్రికెట్ జట్టుతో ప్రధానమంత్రి సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:ప్రశంసించారో నేను గమనించాను. శ్రీలంక ప్రజలు ఎదుర్కొన్న కష్టాల్ని చూసి, వారిని వారి కర్మకు వదలివేయకూడదనుకొని భారత్ సిసలైన క్రీడాస్ఫూర్తిని చాటింది. దానికి బదులు, మేమన్నాం కదా "రండి, మనం బయలుదేరి వెళ్దాం, చూద్దాం ఏం జరుగుతుందో " అని.

ఈ నిర్ణయాన్ని మీ క్రీడా సముదాయం వేనోళ్ల ప్రశంసించింది. ఈ రోజుకు కూడా, భారత్ ప్రజలు ఆ క్రీడాస్ఫూర్తిని గుర్తుపెట్టుకుంటున్నారు. ఒక వైపు, బాంబు పేలుళ్ల రూపంలో భయం... మరో వైపు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్న ఉత్సాహం. వీటిలో క్రీడాస్ఫూర్తిదే పైచేయి అయింది.

అదే భావన ఈనాటికీ కొనసాగుతోంది. 1996లో బాంబు పేలుడు శ్రీలంక అంతటినీ కుదుపేయగా, 2019లో అదే తరహా విషాదాంత ఘటనే చోటు చేసుకొంది.. చర్చి లోపల బాంబు పేలుడు సంభవించింది.. ఈ ఘటన జరిగిన వెంటనే శ్రీలంకలో పర్యటించిన మొట్టమొదటి ప్రపంచ నేతను నేను. ఆ కాలంలో బాంబు పేలుడు జరిగినా, టీం ఇండియా శ్రీలంకకు వచ్చింది.

ఈసారి, బాంబు బ్లాస్ట్ తరువాత, స్వయంగా నేను స్వయంగా శ్రీలంకకు వచ్చాను. ఈ ఘట్టం సంతోషంలో, విచారంలో శ్రీలంక వెన్నంటి నిలబడడానికి స్ఫూర్తి కొనసాగుతోందని చాటిచెబుతోంది. ఇదీ భారత్‌కున్న చెక్కుచెదరని ఉత్సాహం.

శ్రీలంక ఆటగాడు: ఒక శ్రీలంక పౌరునిగా, పొరుగుదేశానికి చెందిన వ్యక్తిగా, నేను మీ అహ్మదాబాద్‌లోని మైదానంలో వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌కు అంపైర్‌గా వ్యవహరించాను. అది యావత్తు ప్రపంచంలో అతి పెద్ద మైదానం. నిజానికి, అక్కడంతా భలే వాతావరణం నెలకొంది. మరి క్రికెట్‌కి అది ఒక గొప్ప మైదానం. ఆడితే అక్కడ ఆడాలని, అంపైరింగ్ చేయాలని ప్రతి ఒక్కరూ తపిస్తారని నేననుకుంటున్నాను.

శ్రీలంక ఆటగాడు: సర్, నేను మొట్టమొదటి సారి భారత్‌కు వెళ్లడం 1990లో జరిగింది. అదీ నా మొదటి సంవత్సరం అక్కడ. నా తొలి పర్యటన అది. అప్పట్లో నెల రోజులు భారత్‌లో గడిపాను. ఈ కారణంగా అప్పటి జ్ఞాపకాలు ఇంకా నాతోనే ఉన్నాయి. అయిదు రోజుల కిందట నేను అక్కడికి వచ్చాను. మేం తరచుగా భారత్‌కు వస్తూ ఉంటాం. శ్రీలంక ఎప్పుడు సంక్షోభంలో చిక్కుకున్నా గాని, ప్రత్యేకించి ఆర్థిక సంకటంలో పడ్డప్పుడు, ఇండియా సదా ముందుకు వచ్చి సాయాన్ని అందిస్తూ ఉంటుంది. ఈ కారణంగా మేం భారత్‌కు ఎప్పటికీ ధన్యవాదాలు చెబుతూనే ఉంటాం. భారత్‌ను మేం మా సోదరునిగా చూస్తాం. అందువల్ల మేం భారత్‌కు ఎప్పుడు వెళ్లినా మా ఇంటికి వెళ్లినట్లు భావిస్తాం. కాబట్టి , సర్, మీకు ఇవే ధన్యవాదాలు. మీకు మా ధన్యవాదాలు.

శ్రీలంక ఆటగాడు : రొమేశ్ చెప్పినట్లుగా... శ్రీలంకలో అశాంతి, సమస్యలు తలెత్తినప్పుడల్లా, మాకు పెట్రోలు, డీజిల్ దొరకనప్పుడు, కరెంటు లేనప్పుడు, లైట్లు వెలగనప్పుడు.. మరి మేం మీ గురించి, ప్రభుత్వం గురించి తలచుకొంటాం. సర్, ప్రభుత్వం మాకు చాలా సాయం చేసింది. అందువల్ల మేం ఎప్పటికీ కృతజ్ఞులం. మా దేశానికి సాయపడనందుకు మీకు ధన్యవాదాలు. అంతేకాకుండా, నాదో చిన్న మనవి సర్. ప్రస్తుతానికి శ్రీలంక క్రికెట్ కోచ్‌గా మేం శ్రీలంక అంతటా ఆడుతున్నాం.. ఒక్క జాఫ్నాలో తప్ప. శ్రీలంక కోచ్‌గా నేనొకటి కోరుకుంటున్నాను. అది జాఫ్నాలో ఒక అంతర్జాతీయ స్థాయి మైదానాన్ని ఏర్పాటు చేయడంలో భారత్ మాకేమైనా సాయపడగలదా అనేదే. అది నెరవేరితే జాఫ్నా వాసులకు, ఉత్తర- తూర్పు ప్రాంతానికి ఒక పెద్ద మేలు చేసినట్లవుతుంది. ఇది ఒక లోటుగా ఉందిప్పుడు. మేం ఉత్తర ప్రాంతాన్ని ఒంటరిని చేయకుండా ఉండవచ్చును. వారు మాకు చాలా సన్నిహితులుగా మారి శ్రీలంక క్రికెట్‌తో అనుబంధాన్ని ఏర్పరుచుకోగలుగుతారు. మరి మేం ఈ విషయంలో ప్రస్తుతం కసరత్తు చేస్తున్నాం. అయితే జాఫ్నాలో అంతర్జాతీయ ఆటలు ఆడితేనే జాఫ్నా మాకు మరింత చేరువ కాగలుగుతుంది. ఈ కారణంగా నేను మీకో చిన్న విన్నపం చేస్తున్నా. మీరు ఈ విషయంలో ఏ విధంగానైనా సాయపడగలరేమో పరిశీలించండి.

ప్రధానమంత్రి : జయసూర్య చెప్పిందంతా విని నేను నిజంగా సంతోషిస్తున్నాను. 'పొరుగు దేశాలకే ప్రాధాన్యం' సూత్రానికి భారత్ ఎప్పటికీ కట్టుబడి ఉంటోందన్నది పక్కా వాస్తవం. మా చుట్టుపక్కల దేశాలు ఏదైనా సంకటంలో పడితే సత్వరం, సాధ్యమైనంత సమర్థంగా ప్రతిస్పందించాలనే భారత్ కోరుకుంటూ ఉంటుంది. ఉదాహరణ చెప్పాల్సివస్తే మీకు జ్ఞాపకం ఉండే ఉంటుంది.. భూకంపం ఇటీవల మయన్మార్‌ను కకావికలం చేసినప్పుడు ముందుగా ప్రతిస్పందించిన దేశం భారత్ అనే విషయం. మా ఇరుగుపొరుగు దేశాలను, మిత్ర దేశాలను పట్టించుకొంటూ వాటికి సాయపడడం భారత్ బాధ్యతని మేం నమ్ముతున్నాం. భారత్ ఒక పెద్ద దేశం, సమర్థ దేశం కావడం వల్ల సకాలంలో చొరవ తీసుకోవడాన్ని ఒక బాధ్యతగా భావిస్తుంది. శ్రీలంకను ఈ మధ్య కాలంలో ఆర్థిక సంకటం అదీ చాలా విస్తృత స్థాయిలో చుట్టుముట్టినప్పుడు భారత్ ఒకటే విషయాన్ని నమ్మింది. అది శ్రీలంకకు తప్పక సాయపడాలని అనుకుంది. ఈ సంక్షోభం నుంచి శ్రీలంక గట్టెక్కేందుకు చేతనైన అన్ని విధాలుగా అండదండలను అందించాలని భావించింది. వేం మా వంతుగా సకల ప్రయత్నాలనూ చేశాం. ఎందుకంటే మేం దీనిని మా నైతిక కర్తవ్యంగా భావించాం. ఈ రోజున కూడా– మీరు గమనించే ఉంటారు– నేను అనేక కొత్త అభివృద్ధి ప్రాజెక్టుల్ని ప్రకటించాను. అయితే నన్ను నిజంగా కదిలించింది జాఫ్నా పట్ల మీకున్న చింతే. శ్రీలంకలో ఓ సీనియర్ క్రికెటర్ జాఫ్నాలో సైతం అంతర్జాతీయ క్రికెట్ పోటీలు జరగాలని కోరుకొంటూ ఉన్నారన్న సంగతి శక్తివంతమైన, సానుకూలమైన సందేశాన్నిస్తోంది. ఈ భావోద్వేగం ఎంతో ప్రేరణదాయకమైంది. జాఫ్నాను వదలిపెట్టే ప్రసక్తే రాకూడదు. అంతర్జాతీయ మ్యాచులను అక్కడ కూడా నిర్వహించాలి. మీరు చేసిన సూచన విలువైంది. మరి నేను మీకు హామీనిస్తున్నాను.. నా బృందం ఈ ప్రతిపాదనను తప్పక పరిశీలించి, దీనికి ఎలా కార్యరూపాన్నివ్వాలో ఆలోచిస్తుంది. మీరంతా నాతో సమావేశం కావడానికి మీ మీ సమయాన్ని వెచ్చించినందుకు నేను మిమ్మల్ని ఎంతగానో ప్రశంసిస్తున్నాను. తీపి జ్ఞాపకాలను మరోసారి గుర్తుతెచ్చుకోవడం, మీ అందరితో భేటీ కావడం ఆనందదాయకం. భారత్‌తో మీ అనుబంధం అంతకంతకూ గాఢతరం అవుతుందని నేను హృదయపూర్వకంగా ఆశపడుతున్నాను. మీరు ఏదైనా సాధించాలనుకున్నా, సాయం చేసే విషయంలోనైనా, నేను ఎల్లప్పుడూ మీతో ఉంటాను.

అడవి తల్లి బాటకు పవన్ కల్యాణ్ శ్రీకారం...

ఆదివాసీలకు అండగా ఉంటామంటూ భరోసా..

–అడవి తల్లి బాటతో గిరిజన గ్రామాలకు మహర్దశ
- పెదపాడు గ్రామంలో గిరిజనాభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు
–రూ. 2.12 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
– పెదపాడులో గిరిజనులతో ముఖాముఖి
–ఆరు నెలల్లో 12 అభివృద్ధి కార్యక్రమాల పూర్తికి హామీ

విశాఖపట్నం, ఏప్రిల్ 7: గిరిజన గ్రామాల అభివృద్ధికి లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రివ పవన్ కళ్యాణ్ అడవి తల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా, డుంబ్రిగూడ మండల పరిధిలోని పెదపాడు గ్రామంలో తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీవీటీజీ గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసింది. అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాల్లో రహదారులు, డ్రెయిన్లతో పాటు పాఠశాలలు, తాగునీటి సౌకర్యం, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంతో గిరిజన గ్రామాలకు మహర్దశ పట్టనుంది. అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా చాపరాయి నుంచి పెదపాడు వరకు 2.2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డును రూ. 2.12 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు.

12 సమస్యలు.. ఆరు నెలల గడువు

అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం పెదపాడు గ్రామస్థులతో పవన్ కళ్యాణ్ ముఖాముఖీ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన పాంగి మాధురి (మ్యాగీ) అనే మహిళ సౌకర్యాలు లేక తాము పడుతున్న ఇబ్బందులు గ్రామస్తుల తరఫున పవన్ కళ్యాణ్ కి తెలియజేస్తూ అర్జీ సమర్పించారు. గ్రామానికి ప్రధాన సమస్య అయిన రహదారి నిర్మాణంతోపాటు చాపరాయి గడ్డ వద్ద బ్రిడ్జి నిర్మించాలని కోరారు. వర్షాకాలంలో గడ్డ పొంగితే రెండు, మూడు వారాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయని వాపోయారు. వాటితోపాటు తాగు నీరు, పాఠశాల భవనం నిర్మాణం, గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్, రచ్చబండ నిర్మాణంతో పాటు లైబ్రరీ, విలేజ్ హెల్త్ క్లినిక్, సెల్ టవర్ నిర్మించాలంటూ వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. పెదపాడు గ్రామస్తులు కోరిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు కోరిన 12 అభివృద్ధి కార్యక్రమాలను ఆరు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు గిరిజనుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు స్పష్టం చేశారు. ఓట్లు వేసినా వేయకపోయినా గిరిజనులకు అండగా నిలబడడం మన బాధ్యత అని అడగగానే నిధులు విడుదల చేశారు. పోరాట యాత్ర సమయంలో కురిడి గ్రామానికి కాలినడకన వెళ్లడం వల్ల గిరిజనులు పడుతున్న కష్టం తెలిసిందని.. అప్పుడే గిరిజన గ్రామాల అభివృద్ధికి నా వంతు కృషి చేయాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు.

మా దేవుడు.. మా గ్రామానికి వచ్చాడు..

అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు పెదపాడుకు వచ్చిన పవన్ క కి స్థానిక గిరిజనులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. గ్రామ శివారుకి ఎదురువచ్చిన గిరిజన మహిళలు మా కష్టాలు తీర్చే మా దేవుడు.. మా గ్రామానికి వచ్చాడు అంటూ గిరిజన తెగకు చెందిన కోది భాషలో పాటలు పాడుతూ.. హారతులతో స్వాగతం పలికారు. ప్రకృతి ఒడి నుంచి సేకరించిన పూలతో దండలు చేసి ఆయనకు వేశారు. గ్రామ శివారు నుంచి పెదపాడు మహిళలు సంప్రదాయ థింసా నృత్యంతో గ్రామంలోకి ఆహ్వానించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారితో పాటు కాలనడకన పెదపాడుకు చేరుకున్నారు. అనంతరం శాస్త్రోక్తంగా అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

గిరిజన ఉత్పత్తుల పరిశీలన

గ్రామ పర్యటనలో భాగంగా గిరిపుత్రులు తమ ప్రాంతంలో సేంద్రీయ పద్ధతిలో పండించే గిరిజన ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. చింత పండు, పనస, అడ్డకాయ పిక్కలు, శనగకాయలు, చేమగడ్డలు, జీడి పిక్కలతో పాటు చిరు, కాఫీ గింజలను పరిశీలించారు.

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార కిట్ల పంపిణీ

పెదపాడు గ్రామ పర్యటనలో భాగంగా అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న మినీ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారులతో ముచ్చటించి వారికి పుస్తకాలు, స్వీట్లు పంచారు. మినీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలకు గుడ్లు, పాలు, రాగిపిండి, వేరుశనగ చిక్కీ, బాలామృతం, ఎండు ఖర్జూరంతో కూడిన పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో కలసి మొక్కలు నాటారు.

కురుడి గ్రామస్తుల కృతజ్ఞతలు

ప్రజా పోరాటయాత్ర సమయంలో తమ గ్రామానికి వచ్చి సమస్యలు తెలుసుకోవడంతో పాటు అధికారంలోకి వచ్చిన వెంటనే గుర్తుపెట్టుకుని మరీ సమస్యలు పరిష్కారానికి కృషి చేసిన పవన్ ని కురిడి గ్రామస్తులు కలిసి.. ధన్యవాదాలు తెలియజేశారు. పోరాట యాత్రలో పవన్ దృష్టికి సమస్యలు తీసుకువచ్చిన గిరిజన మహిళ శ్రీమతి రాములమ్మను చూడగానే గుర్తుపట్టి ఆప్యాయంగా పలుకరించి హత్తుకున్నారు.

ఇన్నేళ్లు గడచినా తమను గుర్తుపెట్టుకుని ఆప్యాయంగా పలుకరించడంతో కురిడీ గ్రామస్తులు భావోద్వేగానికి గురయ్యారు.

పోరాట యాత్ర సమయంలో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ తీసుకుంటున్న ట్టిబాబు అనే యువకుడు పవన్ కళ్యాణ్ ని కలవగా తన వంతు ప్రోత్సాహం అందించారు. సోమవారం పెదపాడు గ్రామంలో పవన్ కళ్యాణ్ ని చిట్టిబాబు కలిసి ఇటీవల థాయ్ ల్యాండ్ వేదికగా జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో తానుసాధించిన విజయాలను ఆయనకు వివరించారు.

చాపరాయి గెడ్డలో నడుస్తూ.. సమస్యలు వింటూ..

పెదపాడు నుంచి తిరుగు ప్రయాణంలో పోతంగి గ్రామ పంచాయతీ పరిధిలోని 8 గ్రామాల ప్రజలు వన్ కళ్యాణ్ ని కలిసి సమస్యలపై అర్జీ ఇచ్చారు. చంపపట్టి గెడ్డ మీద ఉన్న బ్రిడ్జి హుదూద్ తుపాన్ సమయంలో ధ్వంసం అయ్యిందని, ఇప్పటి వరకు పునర్నిర్మాణం చేపట్టలేదని చెప్పారు. గెడ్డ పొంగినప్పుడు బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయని, గర్భిణులు, అనారోగ్య పీడితులను అత్యవసరంగా ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులతో పాటు చాపరాయిలో నడుస్తూ ఆయా గ్రామాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణం ప్రక్రియ తక్షణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

అడ్డాకుల టోపీ ధరించి.. కోది భాషలో ప్రసంగించి

గిరిజన గ్రామాలను అభివృద్ధి బాట పట్టించేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటకు వచ్చిన పవన్ కళ్యాణ్ ద్యంతం అడవి బిడ్డలతో మమేకం అయ్యారు. గిరిజన సంప్రదాయ కోదీ భాషలో పెదపాడు గ్రామస్తులు స్వాగత సత్కారాలు చేయగా, పవన్ కళ్యాణ్ కూడా కోదీ భాష తెలుసుకుని.. అదే భాషలో ప్రసంగించి అందర్నీ ఆశ్చర్య పరిచారు. కోదీ భాషలోనే పెదపాడు, కురిడీ గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. కోదీ భాషలోనే వారు తన ఎదుట ఉంచిన 12 సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు మండుటెండలో తనకు స్వాగతం పలికేందుకు వచ్చి.. తనతోపాటు నడిచిన అలసిన గిరిజన మహిళలకు వాహన శ్రేణి నుంచి తాగునీటి సీసాలు తెప్పించి స్వయంగా అందజేశారు. పెదపాడుకు చెందిన గిరిజనుడు అడ్డాకులతో స్వయంగా కుట్టిన టోపీని శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అలంకరించారు.

ఈ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన తీరుని పరిశీలించారు. త్వరలో నూతన పాఠశాల నిర్మిస్తానని హామీ ఇచ్చి వారికి తమాషా పిట్టకథల పుస్తకాలు, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ శ్రీ అమిత్ బర్దార్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ శ్రీ బాలా నాయక్, జాయింట్ కలెక్టర్ శ్రీ అభిషేక్ గౌడ, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ శ్రీ దొన్ను దొర, జనసేన నాయకులు శ్రీ వంపూరు గంగులయ్య, శ్రీ చెట్టి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పొరుగుదేశాల్లో సంక్షోభాల వేళల్లో ముందుగా ప్రతిస్పందించే దేశం భారత్: ప్రధాని

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 1996 సంవత్సరపు శ్రీలంక క్రికెట్ జట్టు సభ్యులతో శ్రీలంకలో నిన్న మాట్లాడారు. అరమరికల్లేకుండా సాగిన ఈ సంభాషణ క్రమంలో, క్రికెటర్లు ప్రధానిని కలుసుకొన్నందుకు సంతోషాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేశారు. వారిని కలుసుకొన్నందుకు ప్రధానమంత్రి కూడా తన సంతోషాన్ని ప్రకటించారు. ఈ టీమ్ కనబర్చిన చక్కని ఆట తీరు భారతీయులకు ఇప్పటికీ జ్ఞాపకం ఉందని, ముఖ్యంగా ఆ మరపురాని గెలుపు చెరగని ముద్ర వేసిందని ఆయన అన్నారు. వారి విజయం ఇంకా దేశంలో మారుమో గుతూనే ఉందని ఆయన అభివర్ణించారు.

అహ్మదాబాద్‌లో 2010లో ఒక మ్యాచ్‌కు తాను హాజరైన సంగతిని శ్రీ మోదీ గుర్తుచేసుకొన్నారు. ఆ మ్యాచ్‌లో శ్రీలంక క్రికెటర్లలో ఒకరు అంపైర్ పాత్రను పోషించడం తాను గమనించానని ఆయన తెలిపారు. భారత్ 1983లో ప్రపంచ కప్‌ను గెలవడం, 1996 వరల్డ్ కప్‌ను శ్రీలంక కైవసం చేసుకోవడం గొప్ప మార్పులకు కారణమయ్యాయని ఆయన ప్రధానంగా చెప్పారు. ఈ విజయాలు క్రికెట్ జగతికి ఎలా కొత్త రూపురేఖలను తీర్చిదిద్దిందీ ఆయన వివరించారు. 1996వ సంవత్సరంలో జరిగిన మ్యాచులలో అప్పటి శ్రీలంక క్రికెట్ జట్టు ప్రదర్శించిన వినూత్న ఆట శైలితో టి-20 క్రికెట్ పరిణామ క్రమం ముడిపడి ఉందని ప్రధానమంత్రి అన్నారు. జట్టులో ఇతర క్రీడాకారులు ఇప్పుడేం చేస్తున్నారో తెలుసుకోవాలని నేను అనుకుంటున్నానని ఆయన అన్నారు. వారు ఇప్పటికీ ఇంకా క్రికెట్‌తో అనుబంధాన్ని కలిగి ఉన్నారా? కోచ్‌లుగా కొనసాగుతున్నారా అనే అంశాలను ఆయన తెలుసుకోవాలనుకున్నారు.

శ్రీలంకలో 1996లో బాంబు పేలుళ్లు సంభవించి ఇతర జట్లు ఉపసంహరించుకొన్నప్పటికీ భారత్ మాత్రం శ్రీలంక వెళ్లాలనే నిర్ణయించుకోవడాన్ని శ్రీ మోదీ గుర్తుకు తెచ్చుకొన్నారు. తాము కష్ట కాలాన్ని ఎదుర్కొన్న వేళ భారత్ సంఘీభావాన్ని తెలపడాన్ని శ్రీలంక క్రీడాకారులు ప్రశంసించిన సంగతిని ఆయన ప్రస్తావించారు. భారత్ చాటిచెప్పిన స్థిర క్రీడాస్ఫూర్తిని ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ,1996లో బాంబు పేలుళ్లు శ్రీలంకను కుదిపివేయడం సహా ప్రతికూలస్థితిపై భారత్ ఏ విధంగా పైచేయిని సాధించిందీ స్పష్టం చేశారు. 2019లో చర్చిలో బాంబు విస్ఫోటాల తరువాత శ్రీలంకలో పర్యటించిన మొట్టమొదటి ప్రపంచ నేతను తానేనని శ్రీ మోదీ అన్నారు. భారతీయ క్రికెట్ జట్టు కూడా 2019లో శ్రీలంకలో పర్యటించిందని తెలిపారు. సుఖదుఃఖాల్లో శ్రీలంక వెన్నంటి నిలచిన భారత్ దృఢ వైఖరి, నిబద్ధత భారత్ అనుసరిస్తున్న చిరకాల విలువలకు అద్దంపడుతోందన్నారు.

శ్రీలంక వర్తమాన ఆర్థిక సంక్షోభ కాలంలో భారత్ అచంచల మద్దతునిస్తున్నందుకు ప్రస్తుతం శ్రీలంక పురుషుల క్రికెట్ జట్టుకు శిక్షకునిగా ఉన్న శ్రీ సనత్ జయసూర్య ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచులను నిర్వహించడానికి ఒక క్రికెట్ మైదానాన్ని శ్రీలంకలోని జాఫ్నాలో ఏర్పాటు చేయడానికి ఎంతవరకు వీలవుతుందో భారత్ పరిశీలించాలని కూడా ప్రధానిని ఆయన అభ్యర్థించారు. ఇది జరిగితే, శ్రీలంక ఈశాన్య ప్రాంతంలో క్రికెటర్లుగా ఎదగాలనుకొనే వారికీ, ప్రజలకూ ప్రయోజనం కలుగుతుందని శ్రీ సనత్ జయసూర్య అన్నారు.

శ్రీ జయసూర్య వెలిబుచ్చిన అభిప్రాయాలను ప్రధాని ప్రశంసించారు. “పొరుగుదేశాలకు ప్రాధాన్యం” అనే సిద్ధాంతానికి భారత్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇరుగుపొరుగు దేశాలలో సంకట స్థితులు తలెత్తినప్పుడు భారత్ సత్వరం ప్రతిస్పందించిందని శ్రీ మోదీ ప్రస్తావిస్తూ... మయన్మార్‌లో ఇటీవల భూకంపం వచ్చిన నేపథ్యంలో భారత్ అన్ని ఇతర దేశాల కన్నా ముందు ప్రతిస్పందించిందన్నారు. ఇరుగుపొరుగు దేశాలు, మిత్ర దేశాల అభ్యున్నతికి భారత్ ప్రాధాన్యాన్నిచ్చి బాధ్యతాయుతంగా మెలగుతుందని ఆయన అన్నారు. శ్రీలంక ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొన్నప్పుడు భారత్ సహాయాన్ని అందించిందని కూడా శ్రీ మోదీ చెప్పారు. శ్రీలంక సవాళ్లను అధిగమించడంలో సహకరించడాన్ని ఒక బాధ్యతగా భారత్ భావిస్తుందని ఆయన చెప్పారు. అనేక కొత్త ప్రాజెక్టులను ప్రకటించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. జాఫ్నా విషయంలో శ్రీ జయసూర్య ఆలోచనలను ప్రశంసిస్తూ, అక్కడ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచులకు ఆతిథ్యాన్ని ఇవ్వాల్సిన ప్రాధాన్యం ఎంతైనా ఉందన్నారు. ఈ సూచనను పరిశీలించి, దీనికి అవకాశాలు ఎంతవరకు ఉన్నాయో తన బృందం తెలుసుకొంటుందని ప్రధాని హామీనిచ్చారు.

ప్రతిఒక్కరినీ మరోసారి కలుసుకొని, పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడంతోపాటు పరిచిత వ్యక్తులను పలకరించే అవకాశాన్ని కల్పించినందుకు ప్రధానమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీలంకతో భారత్‌కు చిరకాలంగా సంబంధాలున్నాయని ఆయన అంటూ సంభాషణను ముగించారు. శ్రీలంక క్రికెట్ సముదాయం చేపట్టే ఎలాంటి కార్యక్రమాలకైనా తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన వాగ్దానం చేశారు.

జాతీయ సముద్ర దినోత్సవం నేపథ్యంలో సముద్ర రంగం... ఓడరేవుల బలోపేతానికి ప్రభుత్వ నిబద్ధతపై ప్రధాని పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:జాతీయ సముద్ర దినోత్సవం నేపథ్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రగతి దిశగా సముద్ర రంగంతోపాటు ఓడరేవుల బలోపేతంపై ప్రభుత్వ నిబద్ధతను ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ''జాతీయ సముద్ర దినోత్సవం సందర్భంగా భారత సుసంపన్న సముద్ర చరిత్రను, దేశ పురోగమనంలో ఈ రంగం పోషించిన అద్వితీయ పాత్రను ఈ రోజున మనం గుర్తు చేసుకుంటున్నాం. దేశ సర్వతోముఖాభివృద్ధి దిశగా ఈ రంగాన్ని మరింత బలోపేతం చేసే కృషిని ఇకపైనా కొనసాగిస్తాం” అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

అమరావతికి రూ.4,200 కోట్లు విడుదల చేసిన కేంద్రం

అమరావతి, ఏప్రిల్ 7:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం రూ.4,200 కోట్లు విడుదల చేసింది. అమరావతి రాజధాని అభివృద్ధి ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం ఏపీకి రూ.4,200 కోట్లకు పైగా విడుదల చేసిందని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇటీవల ప్రపంచ బ్యాంకు నుంచి తొలి విడత రుణం రూ.3,535 కోట్లు వచ్చాయి. వీటికి కేంద్ర నిధులు కూడా తోడు అవ్వడంతో రాజధాని పనులు ఊపందుకోనున్నాయి. గత నెల దాదాపు 70పనులకు సంబంధించి రూ.40 వేల కోట్ల విలువైన నిర్మాణ పనులకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు కలిసి అమరావతి రాజధాని నగర దశ-1 అభివృద్ధికి ఒక్కొక్కటి జూఆ 1600 మిలియన్లు (రూ.13,600 కోట్లు), జూఆ 800 మిలియన్ల నిధులు సమకూర్చడానికి కట్టుబడి ఉన్నాయి. అయితే అభివృద్ధి దశ-1 కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్న రూ.15,000 కోట్లలో మిగిలిన రూ.1,400 కోట్లను కేంద్రం అందిస్తుంది. ప్రపంచ బ్యాంకు పత్రాల ప్రకారం.. ఈ ప్రాజెక్ట్ ఈ సంవత్సరం జనవరి 22 నుండి అమల్లోకి వచ్చింది. ప్రోగ్రామ్ అడ్వాన్స్ కోసం 205 జూఆ మిలియన్ల మొదటి చెల్లింపు గత నెలలో జరిగింది. ఈ మొత్తం రూ.15,000 కోట్లలో ప్రపంచ బ్యాంకు, ఎబిడి, కేంద్రం మధ్య భాగస్వామ్యం ఉంది.

మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా దాసరి శ్రీను

ఖమ్మం ఏప్రిల్ 7 (నేటినిజం ప్రతినిధి) :మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గా దాసరి శ్రీను నియమితులయ్యారు. ఖమ్మం నగరానికి చెందిన శ్రీనును ఈ మేరకు నియమిస్తున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చిన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుం వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఈ నియామకపు ఉత్తర్వులు అమలులోకి వస్తాయని తెలిపారు. గత కొన్నేళ్లుగా శ్రీను దళిత ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. సమస్యలపై పోరాడడంలో ముందుంటు న్నారు. తనను మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా నియమించిన నాయకులు చిన్నయ్య, వెంకటేశ్వర్లుకు శ్రీను ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



అంధకారంలో ఉన్న బావిని మరమత్తులకై శంకుస్థాపన చేసిన కార్పొరేటర్

ఖమ్మం, ఏప్రిల్ 7 (నేటినిజం ప్రతినిధి) : 24వ డివిజన్ బోనకల్ క్రాస్ రోడ్ లో గత 20 సంవత్సరాలు నుండి వాడకుండా ఉన్న పాడుబడిన బావిని పూడిక తీపిచ్చి దానికి అనుసంధానంగా ఒక ట్యాంకును కట్టి సబ్మెర్సిబుల్ మోటార్ పెట్టించి దాన్ని మళ్ళీ వాడుకులోకి తీసుకురావడానికి, మిగతా ప్యాచ్ వర్క్ 4,80,000తో వర్కుని ప్రారంభించిన స్థానిక 24వ డివిజన్ కార్పొరేటర్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపుమురళి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

భారత్ సహాయంతో రూపుదిద్దుకొన్న రైల్వే మౌలిక సదుపాయ ప్రాజెక్టులు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:భారత్ సహాయంతో అనురాధపురాలో నిర్మాణం పూర్తిచేసిన రెండు రైల్వే ప్రాజెక్టులకు ఈ రోజు ప్రారంభోత్సవాన్ని నిర్వహించగా, ఈ కార్యక్రమంలో శ్రీలంక అధ్యక్షుడు శ్రీ అనురా కుమార దిసనాయకేతో పాటు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కూడా పాల్గొన్నారు.

భారత్ అందించిన 91.27 మిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన సహాయంతో నవీకరణ పనులను చేపట్టి పూర్తి చేసిన 128 కిలోమీటర్ల పొడవైన మాహో-ఓమాన్‌థాయి రైల్వే లైనును నేతలు ప్రారంభించారు. మాహో నుంచి అనురాధపురా వరకు 14.89 మిలియన్ డాలర్ల రూపంలో భారత్ అందించిన గ్రాంటుతో ఏర్పాటు చేస్తున్న ఉన్నత ప్రమాణాల సిగ్నలింగ్ వ్యవస్థ నిర్మాణ పనులను కూడా వారు ప్రారంభించారు.

భారత్, శ్రీలంకల మధ్య అభివృద్ధి ప్రధాన భాగస్వామ్యంలో భాగంగా చేపడుతున్న ఈ మహత్తర రైల్వే ఆధునికీకరణ ప్రాజెక్టులు శ్రీలంకలో ఉత్తర, దక్షిణ రైల్వే సంధానాన్ని బలపరచడంలో ఓ ముఖ్యఘట్టాన్ని ఆవిష్కరించనున్నాయి. దేశవ్యాప్తంగా ప్రయాణికుల రాకపోకలతోపాటు సరకు రవాణా సైతం వేగవంతంగా, సమర్థంగా సాగేందుకు అనువైన స్థితిని ఈ ప్రాజెక్టులు ఏర్పరచనున్నాయి.

అమరావతిలో గ్లోబల్ మెడ్‌సిటీ ఏర్పాటు చేస్తాం : సీఎం చంద్రబాబు

అమరావతి, ఏప్రిల్ 7:అమరావతిని గ్లోబల్ మెడిసిటీగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు ఎంపి సిఎం చంద్రబాబు.. అంతర్జాతీయ వైద్య ప్రమాణాలతో చికిత్స అందించే హాస్పిటల్స్ ను ఇక్కడకు తీసుకువస్తామని పేర్కొన్నారు.. రాజధాని అమరావతిలో గ్లోబల్ మెడ్‌సిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని తెలిపారు. అలాగూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకల ఆస్పత్రుల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

ఎపి సచివాలయంలో నేడ ఆయన వైద్యం, ఆరోగ్యంపై మీడియా ఎదుట సీఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధులపై సీఎం వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుప్పంలో డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు.ఇక రాష్ట్రంలో కొన్నిచోట్ల గుండెజబ్బులు, డయాబెటిస్, హైపర్‌టెన్షన్, శ్వాసకోశ వ్యాధులు విస్తృతంగా పెరుగుతున్నాయని వివరించారు. . రాష్ట్రంలో పురుషుల కంటే మహిళల్లో హైపర్‌టెన్షన్ అధికంగా కనిపిస్తోందన్నారు చంద్రబాబు. . ఆహారపు అలవాట్ల వల్ల డయాబెటిస్ కొన్ని జిల్లాల్లో ఎక్కువగా ఉంది అని సీఎం వివరించారు

ఉప్పు, వంటనూనె, చక్కెర వినియోగం తగ్గిస్తే ఆరోగ్యం

చాలా వ్యాధుల నివారణ కోసం మంచి ఆహారపు అలవాట్లు పాటించాల్సిందేనని చెప్పారు చంద్రబాబు. నలుగురు సభ్యులు కలిగిన సాధారణ కుటుంబం రోజుకు 4 గ్రాముల ఉప్పు చొప్పున నెలకు 600 గ్రాములనే తీసుకోవాలన్నారు. వంటనూనె కూడా రోజుకు 15 గ్రాములు చొప్పున నెలకు 2 లీటర్లు మాత్రమే వినియోగించాలని సూచించారు. . చక్కెర రోజుకు 25 గ్రాముల చొప్పున నెలకు 3 కిలోలు వాడితే సరిపోతుందన్నారు. . ఇది సమతుల్యమైన డైట్‌గా గుర్తించి నియంత్రణ చేస్తే ఆరోగ్యంగా ఉండొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయని వివరించారు. ఉప్పు, వంటనూనె, చక్కెర వినియోగం తగ్గిస్తే చాలా వరకు అనారోగ్య సమస్యలు దరిచేరే అవకాశం ఉండదన్నారు.

గంట వ్యాయామం?నిండు నూరేళ్ల జీవితం

రోజుకు కనీసం అరగంట పాటు తేలికపాటి వ్యాయామం చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు చంద్రబాబు. ప్రాణాయామం చేయాలని కూడా పిలుపు ఇస్తున్నాఅన్నారు. ప్రపంచం అంతా ఇప్పుడు ప్రాణాయామాన్ని ప్రాక్టీస్ చేస్తోందని గుర్తుచేశారు. ఇటీవలే న్యూట్రిఫుల్ అనే యాప్ తయారు చేశామని . దానికి స్కోచ్ అవార్డు కూడా వచ్చిందన్నారు. . ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో కూడిన యాప్ ఇది. దీన్ని ఇప్పటి వరకు 4 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకుని వినియోగిస్తున్నారు అని చంద్రబాబు తెలిపారు.

పదేళ్ల వృద్ధిని ఒక్క ఏడాదిలోనే దెబ్బతీశారు: హరీశ్ రావు



హైదరాబాద్, ఏప్రిల్ 7: పదేళ్ల వృద్ధిని ఒక్క ఏడాదిలోనే దెబ్బతీశారు: హరీశ్ రావుతెలంగాణలో పదేళ్లలో సాధించిన వృద్ధిని ఒక్క ఏడాదిలోనే దెబ్బతీశారని ఃఖీూ నేత హరీశ్ రావు మండిపడ్డారు. సీఎం తొందరపాటు నిర్ణయాలే ఇందుకు కారణమని విమర్శించారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో ఆదాయ క్షీణతపై 'ఏ' వేదికగా స్పందించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ గడిచిన పదేళ్లలో వార్షిక వృద్ధిరేటు 25.62 శాతం సాధించిందని, రేవంత్ ప్రభుత్వంలో ఈజ2024?25లో ఈ శాఖ ఆదాయంలో 1.93 శాతం తగ్గుదల నమోదయ్యిందని విమర్శించారు.

వెయి కోట్ల ఆస్తులకు శాశ్వత హక్కులు మీవే - నారా లోకేష్

-అభివృద్ధికి చిరునామాగా మారుస్తా..!
-ఆ నిర్ణయమే నా జీవితాన్ని మార్చేసింది..!
-భారీ మెజారిటీతో గెలిపించడం వల్లే పెద్దఎత్తున అభివృద్ధి
-జూన్ నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు ప్రారంభిస్తాం..!
-మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు..
-మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా..
-3వరోజు మనఇల్లు .. మన లోకేష్ కార్యక్రమంలో మంత్రి లోకేష్

అమరావతి, ఏప్రిల్ 7: భారత దేశంలోనే మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా, మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరి సహకారం కావాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు ? మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో సోమవారం మధ్యాహ్నం తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం ప్రజలకు పట్టాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ. నివసిస్తున్న ప్రాంతంలోనే పట్టాలు ఇవ్వాలన్నది దశాబ్దాలుగా మీ అందరి కల. గతంలో ఒక్కొక్కరికి జిరాక్స్ పేపర్లకే 10వేలకు పైగా ఖర్చయ్యాయి, చెప్పులరిగాయి. ఇవన్నీ చూసి మీకు పట్టాలిప్పిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాను. ఇక్కడ మూడురకాల భూములున్నాయి. తొలివిడతలో 3వేలమంది పట్టాలిస్తున్నాం. 2వ విడతలో ఎండోమెంట్, రైల్వే భూముల్లో నివసించేవారికి పట్టాలిస్తాం. అటవీ, ఇరిగేషన్ భూములు టైం పడుతుంది, 3వవిడతలో అందజేస్తాం. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే గౌరవంగా మీకు ఇంటిపట్టాలు అందజేస్తున్నా. ఇచ్చిన మాట ప్రకారం 3వేలమందికి బట్టలుపెట్టి మరీ పట్టాలను అయిదురోజులపాటు నిలబడి ఇస్తున్నా, అది మీపై నాకున్న చిత్తశుద్ధి, కమిట్ మెంట్.

ఆ నిర్ణయమే నా జీవితాన్ని మార్చేసింది..!

ఒక నిర్ణయం జీవితాన్ని మార్చేస్తుందని పెద్దలు అంటారు, నా జీవితాన్ని కూడా ఒక నిర్ణయం మార్చేసింది. ఆ నిర్ణయమే మంగళగిరిలో పోటీచేయడం. 2019 ఎన్నికల్లో 21రోజుల ముందు టిడిపి అభ్యర్థిగా మీ ముందునిలబడ్డా ఒకరినొకరు అర్థం చేసుకునేలోపే ఎన్నికలైపోయాయి, 5300 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యా? మొదటి రోజు బాధ కలిగింది. రెండోరోజు నుంచి నాలో కసి పెరిగింది. మంగళగిరి ప్రజలకు సేవచేయాలి, మంగళగిరి ప్రజల మనసు గెల్చుకో వాలన్న లక్ష్యంతో ఆనాటి నుంచి పనిచేశా. మీ ఆరోగ్యం కోసం ఎన్టీఆర్ సంజీవని పథకాన్ని ప్రవేశపెట్టాం, ఈరోజుకు కూడా ఉచితంగా మందులు ఇస్తున్నాం. మహిళలు సొంతకాళ్లపై నిలబడేందుకు కుట్టుశిక్షణ ఇచ్చి, మిషన్లు అందజేసి పని కల్పిస్తున్నాం. పిల్లలు ఆడుకునేందుకు సొంత నిధులతో క్రీడాప్రాంగణం ఏర్పాటుచేయడంతోపాటు మంగళగిరి ప్రీమియం లీగ్ కూడా ప్రవేశపెట్టాం. ఊళ్లలో పేద ఇళ్లలో పెళ్లిళ్లకు జరిగితే బట్టలు పెట్టాం. కోవిద్ సమయంలో ఆక్సిజన్, మందులు అందజేశాం. అమెరికా డాక్టర్లతో టెలిమెడిసిన్ అందజేశాం. ఇలా 26 సంక్షేమ కార్యక్రమాలు చేశాను.

ఈనెల 13 వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన

రచ్చబండలో మీ అందరికీ చెప్పా, నేను ఓడిపోయిన సంఖ్యలో పదిరెట్ల మెజారిటీ 53వేలతో గెలిపించండి, మీ కోసం పోరాడతాను, మీరిచ్చే మెజారిటీ కొండంత బలం ఇస్తుందని చెప్పా. మంగళగిరి అభివృద్ధి కోసం బాబు, పవనన్న తో పోరాడతానని హామీ ఇచ్చా. భారీ మెజారిటీతో గెలిపించబట్టే ఈరోజు నేను తీసుకెళ్లే ప్రతిపాదనలకు ఎటువంటి చర్చలేకుండా ఆమోదం తెలుపుతున్నారు. 2వ కేబినెట్ మీటింగ్ లోనే వందపడకల ప్రభుత్వానుపత్రి నిర్మాణానికి అప్రూవల్ వచ్చింది, ఈనెల 13వతేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నాం.

మీ దెబ్బకు అవతలి నుంచి సౌండ్ లేదు..!

నేను ఓడిపోయినపుడు అందరూ ఎగతాళి చేశారు. ఇటీవల ఎన్నికల్లో మీరు కొట్టిన దెబ్బకు అక్కడనుంచి సౌండ్ లేదు. ఎన్నికలపుడు అందరూ సర్వేలు చేస్తారు. టిడిపిలో సర్వేలో కూడా కుప్పంకంటే మంగళగిరి వెనకబడి ఉంది. ఎన్నికలయ్యాక బాబును కలిశా, మీకన్నా ఒక్క ఓటు అయినాఎక్కువ వస్తుందని చెప్పా. చెప్పినట్లే అత్యధికంగా 91వేల మెజారిటీతో గెలిచా. ఇంటిపట్టాలతో పాటు భూగర్భ డ్రైనేజీ, నీరు, భూగర్భ గ్యాస్, కరెంటు కార్యక్రమాలు కూడా చేపట్టాం, టెండర్లు నడుస్తున్నాయి. జూన్ నుంచి పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గ వ్యాప్తంగా పార్కులు, చెరువులు అభివృద్ధి చేయాలని నిర్ణయించా. 8వతేదీన మొదటి పార్కు మంగళగిరిలో ప్రారంభిస్తున్నా. మంగళగిరి నియోజకవర్గంలో 45 పార్కులు, 35 కమ్యూనిటీ హాళ్లు నిర్మించబోతున్నాం, 6చెరువులు అభివృద్ధి చేయబోతున్నాం. లక్ష్మీనరసింహస్వామి గుడిని కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశానాలు కూడా అభివృద్ధి చేస్తున్నాం. పద్ధతి ప్రకారం చేయాలనే ఉద్దేశంతో ఆచితూచి అడుగులు వేస్తున్నాం.

మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

మంగళగిరిలో ప్రత్యేకహామీలు ఇచ్చాను, ఒక్కొక్క హామీ నెరవేరుస్తూ వెళ్తున్నా. మంగళగిరి పుణ్యమా అని రాష్ట్రమంతటా అభివృద్ధి చెందుతోంది. మంగళగిరి కోసం నేను రూపొందించిన శాశ్వత పట్టాల పంపిణీ కార్యక్రమం రాష్ట్రమంతటా అమలుచేసే పరిస్థితి వచ్చింది. అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులతో వత్తిడి పెరిగిందని రెవిన్యూ మంత్రి చెప్పారు. మీ పట్టాలు రెగ్యులరైజ్ చేస్తామని నేను చెప్పినపుడు అవుతుందా,లేదా అని మీరు అనుమానపడి ఉండవచ్చు. చిత్తశుద్ధితో మీ కోసం పనిచేశాం. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, అధికారులు మీ వద్దకు వచ్చి కొలతలు తీసుకున్నారు. ఎవరి వద్దా ఒక్క టీకానీ, ఒక బాటిల్ నీళ్లుకానీ తాగలేదు. ఒక్కరూపాయి తీసుకోకుండా 3వేల కుటుంబాలకు వెయ్యికోట్ల విలువైన భూములకు శాశ్వత హక్కు కల్పిస్తున్నాం. ఇది ఎన్డిఎ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. ప్రజలంతా దీనిని గుర్తుపెట్టుకోవాలి. భారీ మెజారిటీతో గెలిపించి నాపై బాధ్యత పెంచారు. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.

నెం.1గా మార్చేందుకు ప్రజల సహకారం కావాలి

స్వచ్ఛ మంగళగిరి పేరుతో కార్యక్రమం చేపట్టాం. ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు ప్రతిగడపకు వచ్చి చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఎంటిఎంసి పరిధిలో వెయ్యిటన్నుల చెత్త బయటకువచ్చింది. చెత్త రోడ్లపై వేయొద్దని ప్రజలను కోరుతున్నా. స్వచ్ఛతలో మంగళగిరి నెం.1 కావాలి. ఒక ఏడాది ఓపికపడతా., ఆ తర్వాత నేను చెత్తవేసినవారిని ఇంటికివెళ్లి చెత్తఎత్తుతా. అన్నిరంగాల్లో మంగళగిరిని నెం.1గా మార్చేందుకు ప్రజల సహకారం కావాలి. మీకోసం అహర్నిశలు కష్టపడతా, ఆదర్శంగా తీర్చిదిద్దుతా. నా గౌరవం నిలబెట్టారు, పరువు కాపాడారు. అందుకే మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా, మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ పద్మశాలి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య టిడిపి గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు మెంబర్ శ్రీమతి తమ్మిశెట్టి జానకి దేవి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఏపీ ఎంఎస్సిసి చైర్మన్ మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, ఇంకా పలువురు టిడిపి కూటమి నేతలు పాల్గొన్నారు.

భార్యకు ప్రేమతో..

ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య ఆధ్వర్యంలో మంగళగిరి తెనాలి రోడ్డు, బాప్టిస్ట్ చర్చి వద్ద జొన్నాదుల శ్రీనివాసరావు , జొన్నాదుల సాయికుమార్ లు నూతనంగా ఏర్పాటుచేసిన సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను లాంఛనంగా లోకేష్ ప్రారంభించారు.. వేద మంత్రోచ్చారణలం, మంగళవాయిద్యాల మధ్య రిబ్బన్ కట్ చేసి షోరూమ్ ను ఆరంబించారు.. ఈ సందర్భంగా తన భార్య కోసం మంగళగిరి చేనేత చీరను కొనుగోలు చేశారు నారా లోకేష్ . ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానికీదేవి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో చర్చకు సిద్ధమా..

-బండి సంజయ్, కిషన్ రెడ్డి కి టీపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్

హైదరాబాద్ ఏప్రిల్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో చర్చకు సిద్ధమా?బండి సంజయ్, కిషన్ రెడ్డి కి టీపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. సోమవారం గాంధీ భావన లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ కోసం బీజేపీ ఏం చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక్క ఛాన్స్ పేరుతో ప్రాధేయపడుతున్నారు 11 ఏళ్ల పాలనలో ప్రధాని మోదీ ఏం ఉద్ధరించారో కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లౌకిక వాదాన్ని నమ్ముకున్న తెలంగాణ ప్రజలు బీజేపీని ఎట్టి పరిస్థితుల్లో ఆదరించరు అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రగల్భాలు పలికిన మోదీ గురించి కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని, పదేళ్లలో బంగారం లాంటి ప్రభుత్వ భూములను బిఆర్ఎస్ అమ్మితే బీజేపీ నేతల కళ్ళు మూసుకుపోయయా బీసీల 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ లో చేర్చేల తెలంగాణ బీజేపీ నేతలు ఎందుకు చొరవ తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ అప్పటి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పులు మోసిన ఘటన మరిచిపోయారా మోదీ, అమిత్ షా పర్మిషన్ లేనిదే సంజయ్ టిఫిన్ కూడా చేయలేడు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం పంపిణీని చేయాలని డిమాండ్ చేస్తున్నా విభజన హామీల గురించి బండి సంజయ్, కిషన్ రెడ్డి ఏనాడైనా మాట్లాడారా?అని అన్నారు. ప్రధాని మోదీ దేశాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు ప్రపంచంలో ప్రజాస్వామిక స్వేచ్ఛ ఉన్నటువంటి ఏకైక పార్టీ కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా తెలంగాణపై వివక్ష చూపుతూ అన్ని రంగాల్లో అన్యాయం చేస్తుంది. బీసీల గురించి మాట్లాడటానికి తెలంగాణ బీజేపీ బీసీ నేతలు ఎందుకు మాట్లాడరు తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు కేంద్రంలో చట్టబద్ధత కల్పించి మీ నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో సమిష్టి నిర్ణయాలు ఉంటాయి..బీజేపీ పార్టీలో లాగా నియంత విధానాలకు కాంగ్రెస్ పార్టీలో ఆస్కారం లేదు తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రంతో సహకరించడానికి గ్రెస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. మత సామరస్యానికి ప్రతీక అయిన తెలంగాణలో మతతత్వ బీజేపీకి అధికారం పగటి కలనే భావోద్వేగాలను రెచ్చగొడుతూ లౌకికవాదానికి తిలోదకాలిస్తున్న బీజేపీకి తెలంగాణలో చోటే లేదు.తెలంగాణలో మతం పేరుతో గెలిచిన 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు ఉండి కూడా రాష్ట్రానికి నిధులు గుండు సున్నా ఢిల్లీ ఎన్నికల కోసం యమున నదికి నిధులు కేటాయించారు హైదరాబాద్ మెట్రో, మూసి రివర్ ను కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదు రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు విభజన హామీలు నెరవేర్చలేదని మీకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలా.. అని ప్రశ్నించారు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటాలు, నిధుల విడుదలలో అన్యాయం చేస్తున్నందుకు మీకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలా.. రాష్ట్రానికి 11 ఏండ్లుగా అన్నింట్లో గుండు సున్నా ఇస్తున్నందుకు మీకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలా.. కేంద్రం రాష్ట్ర అభివ్రుది గురించి పట్టించుకోకపోయినా ఉన్నంతలో అభివృద్ధి చేసి తీరుతాం దేశంలో బీజేపీ విభజన రాజకీయాలకు పాల్పడుతూ ఇతర పార్టీలపై విమర్శలు చేయడం దెయ్యాలు వేదాల వల్లించినట్టుగా ఉంది. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయడం బీజేపీ లక్ష్యమని చెబుతున్న మీరు తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టిన కులగణను ఆదర్శంగా తీసుకొని దేశావ్యాప్తంగా కులగణన చేపట్టి మీ నిజాయతీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. సంఖ్యా బలం లేకపోయినా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో ఎవరి అండ చూసుకుని బీజేపీ పార్టీ అభ్యర్థిని నిలబెట్టింది మాకు సంఖ్యా బలం లేకపోవడంతోనే అభ్యర్థిని నిలబెట్టలేదు..మద్దతు ఇచ్చే విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు ఊఇబీ భూముల అంశం కోర్టు పరిధిలో ఉందన్నారు.

హెచ్ సియు భూముల విషయంలో తాము విడుదల చేసి వీడియోలు నిజమైనవే..

- వీడియోలలో ఎక్కడా కూడా ఎఐని వాడలేదు : బిఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్

హైదరాబాద్ ఏప్రిల్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: హెచ్ సియు భూముల విషయంలో ఫేక్ వీడియోలు క్రియేట్ చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారని బిఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కు గచ్చి బౌలి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు. తాము విడుదల చేసి వీడియోలలో ఎక్కడా కూడా ఎఐని వాడలేదని, హెచ్ సియు భూముల విషయంలో విడుదల చేసిన వీడియోలు, ఫొటోలు నిజమేనని క్రిశాంక్ స్పష్టం చేశారు. జింకలు రోడ్ల మీద తిరగడం, స్థానికులు ఇళ్లలోకి వెళ్లే వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో అక్కడ జింకలు లేవు నక్కలు ఉన్నాయని అన్నారని, ఎవరూ వెళ్లకుండా ఆంక్షలు పెట్టడంతో ప్రభుత్వం భయపడుతుందనేది అర్థమవుతుందని ఎద్దేవా చేశారు.ఎఐతో వీడియోలు క్రియేట్ చేశామనడం పచ్చి అబద్ధమని, ఎఐ గురించే మాట్లాడే అర్హత కాంగ్రెస్ కు లేదని క్రిశాంక్ చురకలంటించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే రూ.20 వేలు ఇచ్చి సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చేయిస్తున్నారని ఆరోపణలు చేశారు. హెచ్ సియు భూముల విషయంలో విధ్యార్థులు ఆందోళనకు దిగడంతో వారిపై పోలీసుల లాఠీ ఛార్జ్ చేసి విషయం తెలిసిందే. సుప్రీం కోర్టు హెచ్ సియు భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్లవద్దని హెచ్చరించిన విషయం విధితమే.

మహిళల శక్తికి టెక్నాలజీ తోడైతే.. సమాజం అభివృద్ధి చెందుతుంది

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి ఏప్రిల్ 07(నేటి నిజం ప్రతినిధి)సోమవారం నమో డ్రోన్ దిది

కిసాన్ డ్రోన్ ఆపరేటర్ శిక్షన పై హేటిరో,సింక్రో,ఫ్లయింగ్ వెడ్జ్, కంపెనీల అధికారులతో కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ మహిళల శక్తికి టెక్నాలజీ తోడైతే ,సమాజం అభివృద్ధి చెందుతుందని మహిళలు టెక్నాలజీ పై అవగాహన కల్గి ఉండడం వల్ల మహిళలకు,మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సాధికారత కల్పించడం ,వ్యవసాయ, ఉద్యాన సేవలు అందించడానికి డ్రోన్ లు అందించడం లక్ష్యం గా పెట్టుకొని మహిళలకు అదనపు ఆదాయాన్ని పొంది ఆర్థిక సాధికారత,స్థిరమైన జీవనోపాధికి దోహదం పడుతుందని కలెక్టర్ తెలిపారు.

డ్రోన్ శిక్షణ ట్రైనింగ్ ను రాష్ట్ర స్థాయి లో మొదటి సారిగా మన జిల్లా లో ప్రారంభించామన్నారు.

ఈ ట్రైనింగ్ ను క్షేత్రస్థాయిలో అమలువరచుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ ట్రైనింగ్ ను క్షేత్రస్థాయిలో అమలువరచుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

త్వరిత గతిన మహిళలకు డ్రోన్ లను బ్యాంక్ నుంచి కానీ శ్రీనిధి ద్వారా రుణాలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ జ్యోతి, అదనపు డి ఆర్ డి ఓ జంగారెడ్డి వివిధ కంపెనీల ప్రతినిధులు హేటిరో హెడ్ సుధాకర్, సింక్రో సర్వీస్ హెడ్ నరసింహ, ఎరోస్పేస్ హెడ్ విజయ్ కుమార్, పాల్గొన్నారు.

హెచ్ సి యులో ఉన్న జీవరాసులను బ్రతికించడం ప్రభుత్వము యొక్క బాధ్యత

-పట్టుదలకు పోకుండా హెచ్ సి యు భూములను ఐటి కంపెనీలకు ఇవ్వడాన్ని ఉప సంహరించుకోవాలి
- మేడ్చల్ నియోజకవర్గం బాజాపా నాయకులు గాలి సంపత్ యాదవ్

మేడ్చల్ మల్కాజ్గిరి ఏప్రిల్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);. హెచ్ సి యు లో ఉన్న 400 ఎకరాలలో ఎన్నో వృక్షాలు పక్షులు జంతువులు ఎన్నో జీవరాసులను బ్రతికించడం ప్రభుత్వము యొక్క బాధ్యత అని మేడ్చల్ నియోజకవర్గం బాజాపా నాయకులు గాలి సంపత్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ మహానగరంలో మార్పు వచ్చి వేడి పెరుగుతుంది, భారతదేశంలోనే నివాసానికి అనుకూలమైనటువంటి వాతావరణ సమతుల్యం కలిగిన హైదరాబాద్ నగరాన్ని గత పాలకులు ఈనాటి పాలకులు విధ్వంసం చేస్తున్నారు ఇప్పటికే హైదరాబాద్ నగరం పెద్ద ముప్పును ఎదుర్కోబోతోందన్నారు.గ్రౌండ్ వాటర్ పాతాళంలోకి వెళ్లిపోయింది, వేలాది వాటర్ ట్యాంకులు హైదరాబాద్ నగరంలో తిరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే" పొల్యూషన్ కూడా చాలా పెరిగిపోయింది అన్నది వాస్తవం, ముఖ్యంగా హెచ్ సి యు లో ఉన్న 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదా? అన్నది కాదు అసలు విషయం..ఆ చెట్లను నరికి వేస్తే పర్యావరణ విధ్వంసం జరుగుతుందే ఆంధోళన కరమైనదన్నారు.విరివిగా చెట్లను పెంచాలని, అడవిని కాపాడుకోవాలన్నారు.అభివృద్ధి పేరుతో ఈ భూమినీకంపెనీలకు ఇస్తున్నాము అని చెప్పి అడవులను నరుక్కుంటూ పోతే పొల్యూషన్ బాగా పెరిగిపోతుందని సంపత్ కుమార్ ఆంధోళన వ్యక్తం చేశారు. కావున!! రాబోయే రోజుల్లో ఆక్సిజన్ సిలిండర్లు పెట్టుకొని ప్రజలు హైదరాబాద్ నగరంలో తిరిగే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.డెవలప్ మెంట్ పేరిట గ్రీనరీని తొలగించటం సరైన పద్ధతి కాదు! ఈ 400 ఎకరాలలో మూడు చెరువులు ఉన్నవని, ఈ ప్రాంతంలో వర్షపు నీరు ఇంకిపోయి గ్రౌండ్ వాటర్ పెరుగుతుంది ఇప్పటికే హైదరాబాద్ నగరంలో వేడి పెరిగిపోయి వడగాలులు వీస్తున్నాయి, ఒకవైపు వాటర్ బాడిని కాపాడడానికి హైడ్రా తీసుకొచ్చింది ప్రభుత్వము అదే వాటర్ బాడీ ఉన్నటువంటి ఈ 400 ఎకరాలను చదును చేసి ఐటి కంపెనీలకు ఇస్తామనటం కరెక్ట్ కాదన్నారు. కంపెనీలకు ఇస్తాము ఉద్యోగ కల్పన జరుగుతుందని చెప్పి కంచ గచ్చిబౌలి భూములను ఇస్తున్నటువంటి ఇదే ప్రభుత్వం భవిష్యత్తులో హుస్సేన్ సాగర్ ను కూడా ఐటి కంపెనీలకు ఇస్తామని చెప్పే అవకాశం లేకపోలేదు అభివృద్ధి పేరు చెప్పి పర్యావరణాన్ని ధ్వంసం చేయటం సరైనది కాదు! హైదరాబాద్ మహానగరం కాంక్రీట్ జంగల్ గా మారిపోతుంది, ఒకపక్క హరితహారం పేర కొన్ని వందల కోట్లు ఖర్చు పెడుతూ మరోపక్క ఉన్న గ్రీనర్ని తీసివేయటం సమంజసమా కాదా? అన్నది ప్రభుత్వము ఆలోచించాలి విద్యార్థులు తిరుగుబాటు చేయడం వలన ఈ విషయం బయటికి వచ్చింది వాళ్లతో పాటుగా ప్రతిపక్ష పార్టీలు కూడా.. మాట్లాడుతున్నాయి,పర్యావరణ విధ్వంసం జరిగితే నివాసానికి హైదరాబాద్ నగరం అనుకూలంగా ఉండదు,కాబట్టి! తెలంగాణ ప్రభుత్వం పట్టుదలకు పోకుండా వెంటనే ఈ భూములను ఐటి కంపెనీలకు ఇవ్వడాన్ని ఉప సంహరించుకోవాలిని మేడ్చల్ గాలి సంపత్ యాదవ్ డిమాండ్ చేసారు.

భారీగా పతనమయిన భారత స్టాక్ మార్కెట్లు

-రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనం

ముంబై ఏప్రిల్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది. ప్రస్తుతం సెన్సెక్స్ 2540.33 పాయింట్లు తగ్గి.. 72824.03 వద్ద కొనసాగుతున్నది. నిఫ్టీ 817.5 పాయింట్లు తగ్గి.. 22806.95 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నది. ఇక డాలర్ మారకంతో పోలిస్తే రూపాయి 30 పైసలు తగ్గి 85.74కి చేరింది.ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34 ,886. 46 కోట్లు ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83 ,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడి దారుల మూలధనం రూ.19,39, 712.9 కోట్ల సంపద ఆవిరైంది. ఏప్రిల్ 3న బీఎస్ఇలో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ క్యాప్ రూ.4,13, 33,265 .92 కోట్లుగా ఉన్నది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్‌టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి. ఇందులో 1,029 స్టాక్‌లు బలంగా కనిపి స్తున్నా.. 1,101 నష్టాల్లో కొనసాగుతున్నాయి. 24 షేర్లు ఒక సంవత్స రం గరిష్ఠ స్థాయికి, 23 షేర్లు ఒక సంవత్సరం కనిష్ఠానికి చేరాయి. ప్రస్తుతం నిఫ్టీలో గోద్రెజ్ కన్స్యూమర్, ట్రెంట్ ఫార్మా మాత్రమే లాభాల్లో ఉండగా.. ట్రెంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఓఎన్జీసీ, హెచ్‌సీఎల్ టెక్, హిండాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, అదానీ పోర్ట్స్ భారీగా నష్టాల్లో కొనసాగుతున్నాయి.

కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ, యునెస్కో ఆధ్వర్యంలో హైదరాబాద్ లో 3వ ఏఐ సన్నద్ధత సమాలోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ (ఎం.ఈ.ఐ.టి.వై) సహకారంతో యునెస్కో దక్షిణాసియా ప్రాంతీయ కార్యాలయం భారతదేశంలో - ఏఐ సన్నద్ధత మదింపు పద్ధతులు- అన్న కోణంలో భాగస్వామ్య పక్షాల సమాలోచనను ఏర్పాటు చేస్తోంది. ఏప్రిల్ 8, మధ్యాహ్నం గం. 1.30 ని. లకు హైదరాబాద్ టీ-వర్క్స్ వేదికగా జరిగే ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఇకిగాయి లా సంస్థ పర్యవేక్షిస్తోంది. కార్యక్రమంలో భాగంగా ఎం.ఈ.ఐ.టి.వై అదనపు కార్యదర్శి, ఇండియా ఏఐ మిషన్ సంస్థ సీఈఓ అభిషేక్ సింగ్ ల మధ్య ఇష్టాగోష్టి ఏర్పాటవుతోంది. "షేపింగ్ ఎథిక్స్ ఇన్ ఏఐ గవర్నెన్స్: గవర్నమెంట్ అండ్ మల్టీలేటరల్ పర్స్పెక్టివ్స్" అనే అంశం పై జరిగే నిపుణుల చర్చలో మెయిటీ, భారత ప్రభుత్వ ముఖ్య వైజ్ఞానిక సలహాదారు కార్యాలయం, అమృత విశ్వవిద్యాలయం, తెలంగాణా ప్రభుత్వం, యునెస్కోలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొంటారు. పాలన, కార్యవర్గ సన్నద్ధత, మౌలిక వనరులు, యూజ్ కేసెస్ (ప్రత్యేక పద్ధతుల ద్వారా సంస్థల అవసరాలను గుర్తించే విధానం) అనే నాలుగు ముఖ్య ఇతివృత్తాలను, ప్రతినిధులు నాలుగు బృందాలుగా విడిపోయి చర్చిస్తారు. దరిమిలా భారత ఏఐ సన్నద్ధతలోని కీలక అంశాలపై లోతైన చర్చలు జరిగే అవకాశం కలుగుతుంది.

పండితాపురం పశువుల సంతలో సౌకర్యాలు కల్పించాలని వినతి

– ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పిస్తున్న పండితాపురం గ్రామస్తులు

ఖమ్మం, ఏప్రిల్, 7: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్దదైన సంతగా పేరుపొందిన కామేపల్లి మండలం పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత ఈ సంవత్సరం రెండు కోట్ల 42లక్షల 30వేల రూపాయలకు వేలం నిర్వహించబడింది. ఇంత పెద్ద ఎత్తున సంతకు నిధులు తద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయం ఉన్నప్పటికీ సంతలో కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం.

ఈ విషయం పై పండితాపురం గ్రామస్తులు సోమవారం నాడు కామేపల్లి ఎంపీడీవో కు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.

సంతకు మంగళవారం రాత్రి పూట పశువులను రైతులు బేరగాళ్లు తీసుకొని రావడం వల్ల విద్యుత్ సౌకర్యం సరిగా లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని, నీరు సౌకర్యం సరిగా లేకపోవడం వలన, ఎప్పుడో ఉన్న పాత నల్లాల నుండి నీరు రాకపోవడం, ఎప్పుడో వేసిన బోరు తప్ప మళ్ళీ కొత్తగా పెరుగుతున్న జనాభాకు నీటి సౌకర్యం అందకపోవడం వలన పశువులు జీవాలు ప్రజలు అవస్థలు పడుతున్నారు. వేసవి కాలంలో ఇంకా చాలా దారుణమైన పరిస్థితి ఉందని వివరించినట్లు తెలిపారు.

ఇంకా రెండు బోర్లు వేసి నల్లాలు, హౌస్ లు కట్టించాలని, అంతేకాకుండా సంతలో తరచుగా జేబు దొంగతనాలు, పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగలించడం జరుగుతూ ఉంది. రోడ్లపై దుకాణాలు పెట్టడం వలన ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగి ప్రమాదాలు జరుగుచున్నవని పోలీస్ వారి, గ్రామపంచాయతీ సిబ్బంది సహకారం ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఇచ్చిన వినతి పత్రంపై ఎంపీడీవో స్పందించి సత్వరమే పశువుల సంతలోని సౌకర్యాలను మెరుగుపరచగల మని, సమస్యలను సత్వరమే పరిష్కరిస్తా మని తెలిపినట్లుగా గ్రామస్తులు వివరించారు.

ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య, గుగులోత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

వారణాసిలో దారుణం.. డ్రింక్ లో మత్తు మందు కలిపి సామూహిక అత్యాచారం

–పలు హోటల్స్‌కు తీసుకెళ్లి వారం రోజుల పాటు 23 మంది అత్యాచారం

లక్నోఏప్రిల్ 7 (ఎక్స్ పరే న్యూస్); : ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఈ దారుణం జరిగింది. ఒక విద్యార్థిని ఆమె ఫ్రెండ్ హుక్కా బార్‌కు తీసుకెళ్లాడు. అక్కడ కొంత మంది వ్యక్తులు ఆమెకు మత్తు మందు కలిపిన డ్రింక్ ఇచ్చారు. ఆ తర్వాత పలు హోటల్స్‌కు తీసుకెళ్లి వారం రోజుల పాటు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో 23 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. 12వ తరగతి చదువుతున్న విద్యార్థిని స్పోర్ట్స్‌లో పాల్గొనేందుకు ప్రాక్టిస్ చేస్తున్నది. రన్నింగ్ కోసం రోజూ కాలేజీలోని గ్రౌండ్‌కు వెళ్తున్నది. కాగా, మార్చి 29న రన్నింగ్ ప్రాక్టీస్ కోసం వెళ్లిన ఆ యువతిని స్నేహితుడు కలిశాడు. పిషాచ్‌మోచన్ ప్రాంతంలోని హుక్కా బార్‌కు ఆమెను తీసుకెళ్లాడు. అక్కడ మరి కొందరు వీరిని కలిశారు. ఈ సందర్భంగా కూల్ డ్రింక్‌లో మత్తు మందు కలిపి ఆమెతో తాగించారు. సిగ్రా ప్రాంతంలోని పలు హోటళ్లకు తీసుకెళ్లి వారం రోజులపాటు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. మరోవైపు తమ కుమార్తె కనిపించడం లేదని విద్యార్థిని కుటుంబ సభ్యులు ఏప్రిల్ 4న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెను అదే రోజున పోలీసులు గుర్తించి కుటుంబానికి అప్పగించారు. అయితే ఏప్రిల్ 6న లాల్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఆ యువతి ఫిర్యాదు చేసింది. మార్చి 29 నుంచి ఏప్రిల్ 4 వరకు 23 మంది తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపించింది. నిందితుల్లో కొందరు మాజీ క్లాస్‌మేట్స్, ఇన్‌స్టాగ్రామ్ ఫ్రెండ్స్ అని పేర్కొంది. కాగా, యువతి ఫిర్యాదుపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు డీసీపీ తెలిపారు. 23 మంది నిందితుల్లో 11 మందిని గుర్తించినట్లు చెప్పారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఆ విద్యార్థిని మైనర్ బాలిక కాదని స్పష్టం చేశారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజావాణి

–జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

–ప్రజావాణికి 65 ఫిర్యాదులు.

సంగారెడ్డి ఏప్రిల్ 07(నేటి నిజం ప్రతినిది)ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికే ప్రజావాణి అని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ రోజు వచ్చిన 65 ప్రజావాణి అర్జీలలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే , గ్రామ పంచాయతి , ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి,జడ్పీ సీఈవో జానకి రెడ్డి జిల్లా వైద్య అధికారిని గాయత్రి వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గేమ్ జామ్ మొదటి ఎడిషన్‌కు 1650 కళాశాలల నుంచి 5500కు పైగా రిజిస్ట్రేషన్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న వరల్డ్ ఆడియో–విజువల్ ఎంటర్‌టైన్మెంట్ సదస్సు (వేవ్స్)లో క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ మొదటి సీజన్లో భాగంగా నిర్వహించిన రోడ్ టు గేమ్ జామ్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని కేజెన్ సహకారంతో గేమ్ డెవలపర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (జీడీఏఐ) నిర్వహించింది. మొదటి పది స్థానాల్లో నిలిచిన గేమ్‌ల వివరాలను ఏప్రిల్ 12న ప్రకటిస్తారు. 2025, మే 1 నుంచి 5 వరకు ముంబయిలో జరిగే వేవ్స్ కార్యక్రమంలో వీటిని ప్రదర్శిస్తారు.

ఈ పోటీలకు దేశవ్యాప్తంగా ఉన్న 453 నగరాలు, పట్టణాలకు చెందిన 1,650 కళాశాలల నుంచి మొత్తం 5,500 రిజిస్ట్రేషన్లు వచ్చాయి. భారత్ గేమింగ్ రంగంలో యువ ప్రతిభను ప్రోత్సహించే అంశంలో ఈ గేమ్ జామ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తుంది. దేశంలో గేమింగ్ రంగాన్ని అభివృద్ధి చేయాలన్న జీడీఏఐ లక్ష్యానికి అనుగుణంగా ఏఎంఏ, విజ్ఞాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ఈ పోటీల్లో పాల్గొనేవారికి నిపుణులు విలువైన సూచనలు అందించారు.

వివిధ దశల వడపోత అనంతరం 175 బృందాలు సమర్పించిన ఆటలను గేమింగ్ రంగంలో నిపుణుల బృందం 10 రోజుల పాటు సమీక్షించింది. వాటి నుంచి ఎంపిక చేసిన 20 ఉత్తమ ఆటలను జాతీయ, అంతర్జాతీయ స్టూడియో ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ప్యానెల్ ప్రస్తుతం సమీక్షిస్తోంది.

"ఎవిరీథింగ్ ఫాల్స్ అపార్ట్", "స్టక్ టుగెదర్", "హ్యాండిల్ విత్ కేర్", "ఇన్విజిబుల్ కనెక్షన్స్", "ది సౌండ్ ఆఫ్ పైలెన్స్'' అంశాల్లో తమ సృజనాత్మకతకు, సాంకేతిక నైపుణ్యాలకు జీవం పోయాలని గేమ్ జామ్ పోటీదారులకు సవాలు విసిరింది.

తదుపరి దశకు ఎంపికైన 20 బృందాల్లో తుది 10 స్థానాల్లో చోటు దక్కించుకున్న వారిని 2025, ఏప్రిల్ 12న ప్రకటిస్తారు. వారికి వేవ్స్ సదస్సును సందర్శించి తమ ఆటలను గేమింగ్ రంగానికి చెందిన విశిష్ట జ్యూరీ ముందు ప్రదర్శించే అవకాశం లభిస్తుంది. దీనికోసం అయ్యే ఖర్చులను కూడా వారికి చెల్లిస్తారు.

విజేతలుగా నిలిచినవారికి మొత్తం రూ.7 లక్షల నగదు బహుమతిని అందిస్తారు. దీనిలో మొదటి స్థానంలో సాధించిన వారికి రూ.4 లక్షలు, రెండో స్థానంలో నిలిచిన వారికి రూ.2.5 లక్షలు, మూడో స్థానం దక్కించుకున్న వారికి రూ.1.5 లక్షలు లభిస్తాయి.

గేమ్ జామ్ గురించి జీడీఏఐ అధ్యక్షుడు శ్రీధర్ ముప్పిడి మాట్లాడుతూ.. "రోడ్ టు గేమ్ జామ్ కేవలం పోటీలు నిర్వహించడానికే పరిమితం కాలేదు. దేశ గేమింగ్ రంగంలో యువ డెవలపర్లు తమకున్న కెరీర్ అవకాశాలను అన్వేషించడానికి, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి, తమ భవిష్యత్తును నిర్మించుకోవడానికి అవసరమైన వేదికగా నిలిచింది. అంతర్జాతీయ వేదికపై భారత గేమింగ్ రంగం వృద్ధిని కొనసాగించేలా క్రియేటర్లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే వ్యవస్థను నిర్మించేందుకు జీడీఏఐ కట్టుబడి ఉంది".

భారత్‌లో గేమింగ్ విస్తరిస్తున్న నేపథ్యంలో, ఈ రంగంలో ఆవిష్కరణలు, సృజనాత్మకతకు అంతర్జాతీయ కేంద్రంగా మన స్థానాన్ని బలోపేతం చేయడంలో ఈ తరహా కార్యక్రమాలకు కీలకపాత్ర పోషిస్తాయి.

భారత్‌లో గేమింగ్ రంగ వృద్ధిని ప్రోత్సహించేందుకే అంకితమైన సంస్థ గేమ్ డెవలపర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (జీడీఏఐ). అవగాహన, పరిశ్రమ సహకారం, వ్యూహాత్మక కార్యక్రమాల ద్వారా డెవలపర్లను జీడీఏఐ ప్రోత్సహిస్తోంది. అలాగే అంతర్జాతీయ గేమింగ్ మార్కెట్లో భారత్ స్థానాన్ని బలోపేతం చేస్తూ, ఈ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తోంది.

ప్రసార మాధ్యమాలు, వినోదం (ఎం అండ్ ఈ) రంగంలో ఒక ముఖ్య కార్యక్రమం అయిన మొట్టమొదటి ప్రపంచ శ్రవణ, దృశ్య, వినోద శిఖరాగ్ర సదస్సు('వేవ్స్')ను కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మే నెల 1 నుంచి 4 తేదీల మధ్య కాలంలో మహారాష్ట్రలోని ముంబయిలో నిర్వహించనుంది.

మీరు పరిశ్రమలో పనిచేస్తున్న వృత్తినిపుణుడు లేక వృత్తినిపుణురాలు గాని, లేదా ఆవిష్కర్త గాని అయితే, ఎం అండ్ ఈ రంగంతో మీరు జతపడి, మీ సహకారాన్ని అందించడానికి, మీ నవకల్పనను ఆవిష్కరించడానికి, ఎం అండ్ ఈ రంగానికి మీ వంతు తోడ్పాటును అందించడానికి మీకు ఒక ప్రపంచ స్థాయి వేదికను ఈ శిఖరాగ్ర సదస్సు అందుబాటులోకి తీసుకువస్తోంది.

భారత్ సృజనాత్మక శక్తిని ఇంతలంతలు చేస్తూ కంటెంట్ క్రియేషన్, మేధాసంపత్తి, సాంకేతిక నవకల్పనలకు ఒక కూడలిగా ఇండియాకున్న స్థానాన్ని బలపరచడానికి 'వేవ్స్' సన్నద్ధమవుతోంది. ఈ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రసారం, ముద్రణ మాధ్యమాలు, టెలివిజన్, రేడియో, చలనచిత్రాలు, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, శబ్దం..సంగీతం, ప్రకటనల రంగం, డిజిటల్ మాధ్యమాలు, సామాజిక మాధ్యమ వేదికలు, జనరేటివ్ ఏఐ, ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్), వర్చువల్ రియాలిటీ (వీఆర్)లతోపాటు ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఎక్స్‌ఆర్).. ఈ పరిశ్రమలపైన, రంగాలపైన ప్రధానంగా దృష్టిని కేంద్రీకరిస్తున్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యానికి మించిన సంపద లేదు: జడ్జి స్వాతిరెడ్డి

సిద్దిపేట, ఏప్రిల్ 07 : ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యానికి మించిన సంపద లేదని జడ్జి స్వాతిరెడ్డి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయసేవాధికార సంస్థ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఇవాళ ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి స్వాతిరెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉంటేనే అన్ని పనులను చేసుకోవచ్చని..ప్రతి ఒక్కరు ఆహార నియమాలు పాటిస్తూ యోగా, వ్యాయమం చేయాలని సూచించారు.

అంతకు ముందు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన ఆహారపు నియమాలను, జాగ్రత్తలను వివరించారు.న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. వైద్యులు అన్ని రకాల వైద్య పరీక్షలను చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జిలు మిలింద్ కాంబ్లె, చందన, తరణీ, సిద్దిపేట బార్ అసోసియేషన్ ప్రెస్‌డెంట్ సీహెచ్ జనార్ధన్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతి..

హైదరాబాద్, ఏప్రిల్ 7: వికారాబాద్ జిల్లాకేంద్రంలో మహిళ మృతిచెందిన సంఘటన చోటు చేసుకున్నది. వికారాబాద్ పోలీసులు సోమవారం తెలిపిన వివరాలు ప్రకారం ఒక గుర్తు తెలియని మహిళ మున్సిపల్ ఆఫీసు, వికారా బాద్ దగ్గర చనిపోయి పడి ఉందని స్థానికులు తెలిపారు. సమాచారం మేరకు వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ గుర్తు తెలియని మహిళకు ఎడమ చెయ్యి లేదు.. ఆ మహిళ గురించి ఏమైనా సమాచారం తెలిస్తే వికారాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ, ఈ ఫోన్ 8712670030 ,8712670031లకు వికారాబాద్ పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలుపగలరని పోలీసులు పేర్కొన్నారు.

'మధిర అంబేద్కర్ సెంటర్‌లో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి'

ఖమ్మం, ఏప్రిల్, 7: మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రయాణికుల కోసం బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక వ్యాపారస్తులు మిరియాల కాశయ్య, కోమటిడి శ్రీనివాసరావు సోమవారం తాసీల్దార్ రాంబాబు, కమిషనర్ సంపత్ కుమార్‌కు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత ఎక్కువ అవుతున్నందున ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు.అంబేద్కర్ సెంటర్ నుండి ప్రతిరోజు విజయవాడ, నందిగామ, ఎర్రుపాలెం, జమలాపురం, బనిగళ్లపాడు, దేశనేనిపాలెం, మహాదేవపురం, దెందుకూరు చిలుకూరు గ్రామాలకు వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తారని తెలిపారు. ప్రయాణికులు వేచి ఉండేందుకు అంబేద్కర్ సెంటర్‌లో నిల్వ నీడలేక పోవడంతో ఎండలోనే పడిగాపులు కాస్తున్నట్లు చెప్పారు. రోజురోజుకి పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని వారు కోరారు.

ఇస్కాన్ ప్రాంగణంలో శ్రీమద్ రామాయణ కథ రసామృతాన్ని ఆస్వాదించిన భక్త కోటి

హైదరాబాద్, ఏప్రిల్ 7: ఇస్కాన్ కరీంనగర్ ప్రాంగణంలో గత ఏడు రోజులు నిర్వహించిన శ్రీమద్ రామాయణ కథ రసామృతం సప్తాహంలో భాగంగా శ్రీమాన్ నరహరి దాస్ ప్రభు జీ ప్రవచనామృతంలో మునిగి భక్తకోటి పారవశ్యం పొందడం జరిగిందని నిర్వహకులు సంతోషం వ్యక్తం చేశారు. రామాయణంలోని ఏడు కాండాల్లో దాగిన జీవన సూత్రాలను సోదాహరణంగా వివరిస్తూ ప్రభు జీ భక్తులకి అపూర్వ అనుభూతులను మిగిల్చారు. జీవితంలో రాముడు చూపిన మార్గం, పాటించిన మానవీయ విలువలు, అనుసరించిన సన్మార్గాలు, దుష్ట రావణుడి అంతానికి చూపిన తెగువ అన్ని అంశాలు నేటి ఆధునిక మానవుడికి మార్గనిర్దేశనం చేస్తున్నట్లు తెలిపారు. అయోధ్యలో ఉన్నా, అరణ్యంలో ఉన్నా, కష్టాల్లో ఉన్నా శ్రీరాముడు సత్యధర్మాలను ఎన్నడూ వీడకుండా సన్మార్గం వీడలేదని గుర్తుంచుకోవాలని అన్నారు. సప్తాహంలో భాగంగా నిర్వహించిన భక్తి?గీతాలాపన, రామాయణ పాత్రల వేషధారణ, స్వామి వారికి ప్రసాద మంటపాల పోటీలను నిర్వహించి గెలుపొందిన భక్తులకు నరహరి దాస్ ప్రభుజీ బహుమతులు అందించి దీవెనలు ఇచ్చారు. ఈ రోజు నిర్వహించిన ముగింపు సమావేశంలో ప్రవచనాలు అందించిన శ్రీమాన్ నరహరి ప్రభు గారిని ఇస్కాన్ కమిటీ సభ్యులు కన్న కృష్ణ, డా: రాజభాస్కర్ రెడ్డి, తుమ్మల రమేశ్ రెడ్డి, కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశంలతో పాటు డా: భాగ్య రెడ్డి, కె రాజెందర్ రెడ్డి, కడారి అనంత రెడ్డి, జె సత్యనారాయణ రెడ్డి తదితరులతో పాటు 400లకు పైగా భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తుల షక్షాన కమిటీ సభ్యులు శ్రీమాన్ నరహరి దాస్ ప్రభు జీ గారిని ఘనంగా సన్మానించారు. ప్రసాద వితరణతో సప్తాహం పూర్తి కావడం సంతోషదాయకం అని నిర్వహకులు సంతృప్తిని వ్యక్తంచేశారు.

సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయం

–ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

–దళితుడి ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన షబ్బీర్ అలీ

హైదరాబాద్, ఏప్రిల్ 7: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయమని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. మండలంలో ఆయన సోమవారం సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి దళితులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పేదలు సన్నబియ్యం తినాలనే లక్ష్యంతోనే సన్నబియ్యం పథకం ప్రారంభించినట్లు చెప్పారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని సూచించారు. సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు, డీలర్లను హెచ్చరించారు.కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సభ్యుల నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన పేదలందరినీ లబ్ధిదారులుగా నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, మాచారెడ్డి మాజీ ఎంపీపీ నరసింగారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నౌసిలాలు, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో మూడేండ్ల బాలిక కిడ్నాప్.. అమ్మమ్మ వద్ద పడుకున్న పాపను ఎత్తుకెళ్లిన దుండగుడు

నిజామాబాద్, ఏప్రిల్ 7: నిజామాబాద్‌లో (ఔతిళిజీఎజీఎజీట) మూడేండ్ల చిన్నారి అపహరణకు గురైంది. నగరంలోని గాంధీ చౌక్ ప్రాంతంలో రోడ్డు పక్కన తన అమ్మమ్మ కలిసి నిస్తున్న చిన్నారిని ఓ దుండగుడు ఎత్తుకొని పోయాడు. పాపను కిడ్నాప్ చేసుకొని తీసుకెళుతున్న దృశ్యాలు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి.

నిజామాబాద్ నాగారం ప్రాంతానికి చెందిన శిరీష బిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్నది. ఆమెకు రమ్య అనే మూడేండ్ల కూతురు ఉన్నది. ఆదివారం సాయంత్రం కూతురితోపాటు తన తల్లి పోతవ్వతో కలిసి గాంధీ చౌక్ ప్రాంతానికి వచ్చింది. శిరీష బిక్షాటన నిమిత్తం మరోవైపు వెళ్ళింది. పోతవ్వ తన మనుమరాలితో కలిసి గాంధీ చౌక్ వద్ద ఓ గడ్డపై నిద్రించింది. చిన్నారిని గమనించిన దుండగుడు రమ్యను ఎత్తుకొని అక్కడి నుంచి పరారయ్యాడు. బిక్షాటన అనంతరం అక్కడికి వచ్చిన శిరీష తన కూతురు కనిపించకపోవడంతో తల్లి పోతవ్వతో కలిసి చుట్టుపక్కల గాలించింది. బాలిక అచూకీ తెలియకపోవడంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ రఘుపతి తెలిపారు. సీసీ ఫుటేజీ ఆధారంగా దుండగుడి కోసం గాలిస్తున్నామని చెప్పారు.

అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.4,285 కోట్లను విడుదల చేసిన కేంద్రం

అమరావతి ఏప్రిల్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్).: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని రాజధానిగా ప్రకటించి.. అక్కడి అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్నేపథ్యంలో 25 శాతం అడ్వాన్స్ ఇవ్వాలని.. సిఆర్డిఎ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.4,285 కోట్లను విడుదల చేసింది. ప్రపంచ బ్యాంకు, ఎడిబి నిధుల నుంచి 25 శాతం కేటాయించింది. కేంద్రం ఇచ్చే వాటా రూ.750 కోట్లతో కలిపి ఈ మొత్తాన్ని విడుదల చేసింది.

విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహం.. ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం

మెదక్, ఏప్రిల్ 7: షెడ్యూల్ కులాల విద్యార్థులను ఉన్నత చదువులు చదివించడమే లక్ష్యంగా షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ పనిచేస్తుందని సొసైటీ అధ్యక్షుడు మహంకాళి అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఇవాళ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పది, ఇంటర్, డిగ్రీ, ఆపై చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు.

అందులో భాగంగా అంబేద్కర్ జయంతి రోజున ప్రతిభ చాటుతున్న విద్యార్థులకు నగదు, ప్రశంసా పత్రం అందిస్తామన్నారు. సిద్దిపేట జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, పాఠశాల, కళాశాలల్లో చదువుతున్న షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులు ఈ నెల 10 తేదీలోపు 9440494886 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు సహకారంతో సొసైటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాములు,రామస్వామి, సత్యకృష్ణ, చంద్రం సత్యనారాయణలు పాల్గొన్నారు.

బస్తీల్లో గంజాయిపై మహిళల ఆగ్రహం..ఎమ్మెల్యే దానంకు ఫిర్యాదు

హైదరాబాద్, ఏప్రిల్ 7: ఫిలింనగర్ బస్తీల్లో గంజాయి మత్తులో యువకులు మునిగిపోతున్నారు..

దీన్ దయాళ్‌నగర్ బస్తీలోని ఆలయ పరిసరాల్లో మందుబాబులు తిష్టవేస్తున్నారు..

పోలీసులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు.. అంటూ స్థాని క మహిళలు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను చుట్టుముట్టి తమ గోడును వెల్లబోసుకున్నారు.

శ్రీరామనవమి సందర్భంగా ఫి లింనగర్‌లోని దీన్ దయాళ్‌నగర్‌కు వచ్చిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు ఫిర్యాదు చేశారు.

ఫి లింనగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులుకు కాల్ చేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్.. పోలీసుల పనితీరుపై జనం నిలదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

103 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

హైదరాబాద్, ఏప్రిల్ 7: ప్రభుత్వం పేదల కడుపు నింపడానికి నెలవారీగా రేషన్ దుకా ణాల ద్వారా బియ్యాన్ని సరఫరా చేస్తుం ది. దాన్ని కొందరు తమ లాభసాటి వ్యాపారంగా మార్చుకుం టూ సులువుగా అక్రమార్జనకు పాల్పడుతూ బియ్యాన్ని రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. దక్షిణ మండల టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించినట్లు అదనపు డీసీపీ అందే శ్రీనివాస రావు తెలిపారు.

డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రాయణ గుట్ట ప్రాంతానికి చెందిన వికార్, అలీంలు స్థానికంగా ఉన్న రేషన్ దుకాణాల నుండి బియ్యం కొనుగోళ్లు చేస్తున్న వారి నుండి కొంత డబ్బు చెల్లించి బియ్యాన్ని సేకరిస్తు న్నారు.అలా వివిధ ప్రాంతాల నుండి సేకరించిన బియ్యా న్ని మహారాష్ట్రానికి తరలించి అధిక ధరలకు అమ్ముకుంటు కున్నారు.

ప్రతి నెల 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు జోరుగా సాగుతున్న ఈ వ్యవహారంపై కన్నేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమా చారం అందడంతో ఆదివారం వికార్ ఇంటిపై సివిల్ సప్లయ్ అధికారులతో కలిసి దాడి చేశారు. దాడులలో సుమారు రూ.4 లక్షల విలువైన 103 క్వింటాల బియ్యాన్ని తరలించడానికి సిద్ధం గా ఉన్న డీసీఎం వాన్ తోపాటు డ్రైవర్ మహమ్మద్ యూసుఫ్ (45)ను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు వికార్,అలీమ్ లు పారిపోయారని డీసీపీ తెలిపారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

-వ్యవసాయరంగంలో రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలి

-అవసరమున్న చోట లోడు వినియోగాన్ని బట్టి ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేయాలి

-టీజీ ఎన్ పీడీసీఎల్ ఎస్ ఈ కంకటి మాధవరావు

కరీంనగర్, ఏప్రిల్ 7:విద్యుత్ వినియోగదారులకు కరెంటు సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని టిజీఎన్ పీడీసిఎల్ ఎస్ఈ కంకటి మాధవరావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని రాఘవా పూర్ లోని టిజీఎన్ పీడీసీఎల్ సర్కిల్ భవన సముదాయంలో పెద్దపల్లి సర్కిల్ పరిధిలోని ఏఈ, ఏడిఈ, డిఈ, తదితర విభాగాల విద్యుత్ అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళిక చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తిన వెంటనే పునరుద్ధరించాలని సిబ్బందిని ఆదేశించారు.

ముందస్తుగా లోడ్ పెరిగే ట్రాన్స్ ఫార్మర్లను గుర్తించి వాటి స్థానంలో కొత్త ట్రాన్స్ ఫార్మర్లను వాటి సామర్థ్యం పెంచుతూ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైను(ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కొత్తగా ఇంటర్ లింకింగ్ లైన్లను ఏర్పాట్లు తొందరగా పూర్తి చేయాలన్నారు. గత ఆర్థిక సంవత్సరం రెవెన్యూ కలెక్షన్లలో కంపెనీ పరిధి లో 16 సర్కిల్ లలో పెద్దపల్లికి మొదటి స్థానం వచ్చిన సందర్భంగా పెద్దపల్లి సర్కిల్ విద్యుత్ అధికారులకు , ఓఎంఎం సిబ్బందికి అభినందనలు తెలిపారు.

దీనితో పటు వ్యవసాయ కనెక్షన్ మంజూరు చేయడంలో తక్కువ అప్లికేషన్స్ పెండింగ్ ఉన్నందున పెద్దపల్లి సర్కిల్ వ్యవసాయ కనెక్షన్ మంజూరు చేయడం త్వరితగతిన పని పూర్తి చేయడం వల్లనే మొదటి స్థానం వచ్చినదని దానిని అలాగే కొనసాగించాలని కోరారు. రైతులకు అందుబాటులో ఉంటూ వెంటనే వ్యవసాయ కనెక్షన్ మంజూరు చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సర్కిల్ పరిధిలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

యువతిపై లైంగిక దాడికి యత్నం.. తప్పించుకుని పోలీసులకు ఫిర్యాదు

హైదరాబాద్, ఏప్రిల్ 7: ఓ వ్యక్తి యువతిపై లైంగిక దాడికి యత్నించగా.. అతడి తలపై రాయితో కొట్టి యువతి తప్పించుకున్న ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సదరు యువతి(19) గత కొంత కాలంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో యువకుడితో కలిసి సహజీవనం చేస్తుంది.

ఆదివారం రాత్రి ఇద్దరి మధ్య చిన్నపాటి వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఆ యువతి గుండ్లపోచంపల్లి నుంచి రైల్వే ట్రాక్‌పై మేడ్చల్ వైపు నడుచుకుంటూ వస్తుండగా గౌడవెల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఓ వ్యక్తి తనపై అత్యాచారానికి యత్నించాడని.. దీంతో అతడి తలపై రాయితో బాది అక్కడి నుంచి తప్పించుకుని వచ్చానంటూ బాధిత యువతి అదే రోజు రాత్రి మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసింది.

యువతి ఫిర్యాదు కేసు నమోదు చేసుకున్న మేడ్చల్ పోలీసులు సంఘటన స్థలికి వెళ్లి పరిశీలించారు. రైల్వే ట్రాక్‌పై ఘటన జరగడంతో మేడ్చల్ పోలీసులు కేసును సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు బదలాయించారు.

కంచ గచ్చిబౌలి భూ వివాదంపై కీలక సమావేశం

హైదరాబాద్ ఏప్రిల్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్)(;కొన్ని రోజులుగా హాట్ టాపిక్ అయిన హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూ వివాదంపై తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో (యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్) ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు .అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ ప్రతినిధుల బృందానికి తెలియచేసింది.ఇలా ఉండగా, మీటింగ్ ముగిసిన వెంటనే తెలంగాణ సర్కారు కీలక ఆదేశాలు జారీ చేసింది. హెచ్సియు(ఊఅజ) విద్యార్థులపై నమోదైన కేసులు ఉపసంహరణ చేయండిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉ

మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి

హైదరాబాద్, ఏప్రిల్ 7: హైదరాబాద్ వేదికగా మేలో నిర్వహించనున్న మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. ఆలిండియా డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్, ఆల్ ఇండియా డెమోక్రటిక్ యూత్ ఆర్గనైజేషన్, ఆల్ ఇండియా మహిళా సాంస్కృతిక సంఘం సంయుక్తాధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడారు.

ఆడపిల్లలను ఓ శాస్త్రవేత్త, వ్యాపారవేత్త, సంఘసంస్కర్త, విద్యావేత్తగా చూపించాల్సి ఉండగా, కమర్షియల్ మార్కెటింగ్ కోసం అందాల పోటీలను నిర్వహిస్తూ మరోసారి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు అలాంటి సాంకేతాలనిస్తున్నదని, అందాల పోటీలను విరమించుకునేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఆలిండియా మహిళా సాంస్కృతిక సంఘం రాష్ట్ర కన్వీనర్ హేమలత, అటవీ శాఖ విశ్రాంత డిప్యూటీ సెక్రటరీ జి. కృష్ణవేణి, రచయిత, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ అలూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైరు తగిలి బాలుడికి తీవ్ర గాయాలు

కరీంనగర్, ఏప్రిల్ 7:విద్యుత్ వైరు తగిలి ఓ బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని నవాబుపేట గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గూళ్ళ రాజు కుమారుడు చరణ్ (9) గ్రామపంచాయతీ పక్కన క్రికెట్ ఆడుతుండగా సమీపంలోని కడారి నర్సయ్య బిల్డింగ్ పై క్రికెట్ బాలు పడడంతో తెచ్చేందుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు 33/11 కెవి విద్యుత్ వైరు చేతికి తగిలి షాక్ గురయ్యాడు. దీంతో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చరణ్ ను కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రి తరలించి చికిత్స అందిస్తున్నారు.

బాలుడు కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలు కావడంతో వైద్యానికి ఎక్కువగా ఖర్చు అయ్యే అవకాశం ఉందని బాలుడు తండ్రి గూళ్ళ రాజు కన్నీరు మున్నీరుగా వినిపించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో తమ కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయని ఆరోపించారు. బిల్డింగ్ పైన ఉన్న ప్రమాదకరమైన వైర్లను చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని వాపోయాడు. జనవాసాల మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లకు వెంటనే తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు విద్యుత్ అధికారులను కోరుతున్నారు.

జిల్లా ప్రజలకు నిరంతర విద్యుత్ అందిస్తాం

-విద్యుత్ శాఖ ఎస్ఈ సాలియ నాయక్

కరీంనగర్, ఏప్రిల్ 7:వేసవికాలంలో జగిత్యాల జిల్లా ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ కృషి చేస్తుందని జగిత్యాల విద్యుత్ శాఖ ఎస్ఈ సాలియా నాయక్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని టౌన్2 సెక్షన్ పరిధిలోని విద్యానగర్ రామాలయం ఎదుంగా డిటి ఆర్ 21 కు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ 100 కెవిఏ నుండి 160 కెవిఏ లోడ్ గా అప్ గ్రేడ్ చేసిన నేపథ్యంలో దానిని ఎస్ఈ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం అధిక లోడ్ వాడుతున్న నేపథ్యంలో లోడును అధిగ మించేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లావ్యాప్తంగా కూడా ట్రాన్స్ఫార్మర్లను అప్ గ్రేడ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఈ లు రాజిరెడ్డి, గంగారాం, రవీందర్, ఏడీ ఈ జవహర్ లాల్, ఏఈ సంతోష్ కుమార్, పాల్గొన్నారు.

ఒడిశా నుంచి హర్యానాకు తరలిస్తున్న గంజాయి

-రూ.1 కోటి విలువ చేసే సామగ్రి స్వాధీనం

-ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడించిన డీసీపీ కోటిరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 7:ఒరిస్సా నుంచి హర్యానాకు తరలిస్తున్న భారీ మొత్తంలో గంజాయిని బాలానగర్ ఎస్‌వోటీ, శామీర్‌పేట పోలీసులు పట్టుకున్నారు. దాదాపు 273 కిలోల గంజాయితో పాటు ముగ్గురు ముఠా సభ్యులను అందుపులోకి తీసుకున్నారు. శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో డీసీపీ వివరాలు వెల్లడించారు.

పంజాబ్‌కు చెందిన నగరంలోని బోయిన్‌పల్లిలో నివాసం ఉంటు పర్దీప్‌కుమార్ అలియాస్ అజయ్‌శర్మ వృత్తి రీత్యా తన బొలోరో వాహనంతో బోయిన్‌పల్లిలో నివాసం ఉండే హర్యా నాకు చెందిన సన్నీ డ్రైవర్‌గా, బోయిన్‌పల్లిలో నివాసం ఉండే హర్యానాకు చెందిన మనీష్‌కుమార్ హెల్పర్‌గా ప్యాకర్స్ అండ్ మూవర్స్‌గా పని చేస్తున్నారు. ప్రవృత్తిగా గంజాయి అమ్మకం, రవాణ వంటి మాదకద్రవ్యాల్లో ముఠా సభ్యులుగా పని చేస్తున్నారు.

కాగా పర్దీప్‌కుమార్ హర్యానాకు చెందిన (గతంలో ఎన్‌సీమీ కేసులో శిక్ష పడిన వ్యక్తి) సాహిల్‌తో కలిసి ఒరిస్సా నుంచి హర్యా నాకు పెద్దమొత్తంలో తరలించేందుకు ఒరిస్సాకు చెందిన సప్లయర్ సుభాష్ బిస్వాన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. మార్చి 31న కొనుగోలు చేసిన గంజాయిని ప్యాకర్స్ అడ్ మూవర్స్‌గా పని చేస్తున్న ముసుగులో ఎండు గంజాయిని తరలించేందుకు పథకం పన్నారు.

ఆదివారం హైదరాబాద్ మీదుగా వెళ్తున్న ఈ ముఠాను పక్కా సమాచారంతో బాలానగర్ ఎస్‌వోటీ, శామీర్‌పేట పోలీసులు ఆదివారం తెల్లవారు జామున శామీర్‌పేట ఓఆర్‌ఆర్ వద్ద వాహనాన్ని పట్టుకుని తనిఖీ చేశారు. మొత్తం రూ.1 కోటి ఒక లక్ష విలువ చేసే దాదాపు 273 కిలోల గంజాయి, బోలోరో వాహనం, 7 సెల్ ఫోన్లు, ఒక జియో డాంగిల్‌తో పాటు తరలిస్తున్న పర్దీప్‌కుమార్ అలియాస్ అజయ్‌శర్మ, సన్నీ, మనీష్‌కుమార్ ముగ్గురు వ్యక్తులను అందుపులోకి తీసుకున్నారు.

ముఠా సభ్యులైన మరో సాహిల్, సుభాష్ బిస్వాన్‌లు పరారీలో ఉన్నట్లు డీసీపీ తెలిపారు. కాగా సన్నీపై పోలీసులపై దాడి కేసు హర్యానాలో, సాహిల్‌పై ఎన్‌సీబీ కేసులు ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో ఎస్‌వోటీ శ్రీనివాస్, సైబరాబాద్ ఎస్‌వోటీ అడిషనల్ డీసీపీ పి. విశ్వ ప్రసాద్, ఏసీపీ రాములు, సీఐలు ఎస్. శ్రీనాథ్, శివకుమార్, డీఐ గంగాధర్, ఎస్ఐలు ధశరత్, హారిక, పరశురామ్, సిబ్బంది పాల్గొన్నారు.ఇతర ప్రాంతాల నుంచి నగరానికి తరలిస్తున్న భారీ మొత్తంలో గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఓటీ శామీర్ పేట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి గంజాయిని తరలిస్తున్న పక్క సమాచారంతో ఎస్ఓటీ శామీర్ పేట్ పోలీసులు శామీర్ పేట్ ఓఆర్ఆర్ వద్ద ఆదివారం తెల్లవారు జామున సుమారు 300 కిలోల గంజాయిని పట్టుకున్నారు. కొంత మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. పూర్తి వివరాలను సాయంత్రం ప్రెస్ మీట్ లో వెల్లడించనున్నట్లు సీఐ శ్రీనాథ్ తెలిపారు.

ఐకెపి కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

మహబూబాబాద్, ఏప్రిల్ 7 (నేటినిజం ప్రతినిధి): ్పెద్దవంగర మండలం కేంద్రంలో ఐకేపీ కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారూలను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ అందజేస్తుందని కచ్చితంగా ప్రతి గింజను కూడా రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అన్నారు.రైతుని రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చేర్మెన్ , డైరెక్టర్లు గోపాల్ నాయక్, పూర్ణచంధర్, మరియు వ్యవసాయ శాఖ అధికారులు,మండల సినియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, మండల ఇంచార్జి విజయపాల్ రెడ్డి, మరియు మండల ముఖ్య నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎన్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి : పిట్టల అశోక్

హైదరాబాద్, ఏప్రిల్ 7: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎంఎస్ఎన్ పరిశ్రమ సమాజ సేవకు కేటాయించాల్సిన సీఎస్ఆర్ నిధులు జమ చేయడం లేదని బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పిట్టల అశోక్ అన్నారు. ఆ నిధులకు సంబందించిన వివరాలు తెలుపాలని కోరుతూ పార్టీ నాయకులతో కలిసి సోమవారం పంచాయతీ కార్యదర్శి జాకీరుద్దీన్‌కు ఆర్‌టీఐ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంఎస్ఎన్ పరిశ్రమ నుండి వెలువడుతున్న కాలుష్యంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నట్లు తెలిపారు. పరిశ్రమ పక్కనే ఉన్న గురుకుల పాఠశాల విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు.

రోగాలు గ్రామస్తులకు.. లాభాలు పరిశ్రమకు అన్నట్లుగా ఉందన్నారు. సీఎస్ఆర్ ద్వారా బీబీనగర్ గ్రామ పంచాయతీకి రావాల్సిన నిధులు జమ చేయకుండా పరిశ్రమ యాజమాన్యం వ్యవహరిస్తుందని ఆరోపించారు. పరిశ్రమ కేటాయించిన సీఎస్ఆర్ నిధుల పూర్తి వివరాల కోసం ఆర్‌టీఐ దరఖాస్తు అందజేసినట్లు, పరిశ్రమ నుండి వెలువడుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి గ్రామస్తుల సహకారంతో పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చెంగలి వెంకట కిషన్‌రావు, నాయకులు పంజాల ఈశ్వర్‌గౌడ్, ఎండీ.కుతుబుద్దీన్, మత్తోజు అశోక్‌చారి, మరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
మహిళా భారతి - తెలంగాణ సంయుక్త
ఆధ్వర్యంలో...



డా. శ్రీభాష్యం అనూరాధ
(తెలుగు అధ్యాపకులు)
"తనిబ్బి" – కవితాసంకలనం
పుస్తక ఆవిష్కరణ సభ

తేది.: 18-4-2025, సాయంత్రం 5.30 ని॥లకు
స్థలం: రవీంద్ర భారతి సమావేశ మందిరం
(మొదటి అంతస్తు), హైదరాబాదు

స్వాగతం : డా.శ్రీభాష్యం యదుమోహన్ (యదుగ్రాఫిక్స్ Y8 ఛానల్ అధినేత)
సభాధ్యక్షులు : డా. నాళేశ్వరం శంకరం (అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం)
ముఖ్య అతిథి, గ్రంథావిష్కర్త : డా. సందిని సిధారెడ్డి (తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వ అధ్యక్షులు)
గౌరవ అతిథి : శ్రీ మామిడి హరికృష్ణ (సంచాలకులు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ)
విశిష్ట అతిథి : శ్రీ వి.కృష్ణారావు (అసోసియేట్ డైరెక్టర్, ఆంధ్రజ్యోతి)
ఆత్మీయ అతిథులు : శ్రీ బైసా దేవదాసు (ప్రధాన సంపాదకులు, నేటి నిజం పత్రిక)
శ్రీ మేక రవీంద్ర గారు (అధ్యక్షులు, సహస్ర కవిసమూహం, తెలుగు అభివృద్ధి సమితి)
శ్రీ చింతపల్లి సుదర్శన్ (విమర్శకులు, రచయిత, కవి)
పుస్తక సమీక్ష : డా. దాసోజు పద్మావతి (మహిళా భారతి అధ్యక్షులు)
వందన సమర్పణ : శ్రీమతి మూర్తి శ్రీదేవి, (ప్రధానకార్యదర్శి, అక్షర కొముది సంస్థ)

సాహిత్యాభిమానులందరికీ సాదర స్వాగతం!

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.